# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*



## పాఠకులకు దసరా శుభాకాంక్షలు

దసరా (తెలుగు కల్చరల్ సెంటర్)
అక్టోబరు 15, 1988, న్యూజెర్సీలో
వివరాలు 7 వ పేజీలో

భాగవత సప్తాహం
వివరాలు .. 7వ పేజీలో)

దీపావళి కార్యక్రమము.
నవంబరు 12, 1988 న్యూజెర్సీలో
వివరాలు 19 వ పేజీలో

తెలుగు కవయిత్రుల కార్యక్రమం
నవంబరు 20, 1988. న్యూజెర్సీలో
వివరాలు 18 వ పేజీలో

Non-Profit
Org.
Bulk Rate
US Postage
PAID

ADDRESS CORRECTION REQUESTED

OCTOBER 1988

# We May Not Be Legendary Yet . . . But We Will Be.

## WE ARE THE NEW APPLIANCE STORE IN QUEENS THAT OWES YOU EVERYTHING IT KNOWS.

We know which TV, which VCR, which refrigerator and telephone will make your home or office more enjoyable. And we can suggest the best to fit your very personal needs—110 or 220. But most of all, we know the value of prices that are <u>real</u>.

So Step Into

**ATIF**

**ENTERPRISES**

& Choose Your

## WORLD CLASS APPLIANCE BUYING

ASK FOR BABU NARSIAH

70–20 35th Avenue, Jackson Heights, NY 11372
Mon. to Sun. 10:30 to 7:30 All Major Credit Cards Accepted
IN NY CALL: (718) 565–8574
OUT OF NY CALL TOLL FREE: 1–800–331–7503

---

Specializing in transfer of residence.

మీ అభిరుచికి సరిపడే ఎలక్ట్రానిక్స్ వస్తువులకై
సరసమైన సంతృప్తికరమైన ధరలకై
శ్రీ నరసయ్య (బాబు) ను సంప్రదించండి.

పండగ పూట అయిపోయిన కాల్ గ్యాస్‌ను. బ్లాకులో కూడా దొరకట్లేని కిరోసిన్‌ని. చెడిపోయిన ఫోనుని తిట్టుకుంటూ కూర్చుంది మీనాక్షి. ఫోను బాగయ్యేదాకా గ్యాసు తెప్పించుకునే యోగం లేదు. 'ఊరికి దూరం....వద్దు ... అంటున్నకొద్దీ 'డీసెంట్ లొకాలిటీ. ప్రశాంతంగా వుంటుందంటూ ఈ అడవిలో పడేసిన శ్రీహరిమీద పీకలదాకా కోపం వచ్చింది. ఆ పూట తిండెట్లా అన్న విచారమటుంచి. తన ముగ్గురు ఫ్రెండ్సు ప్రేమగా పంపించే పిండివంటలకు రెస్పాన్సుగా తనేమి పంపించాలా అన్న విచారం పట్టుకుంది. ఏమి పంపకపోతే తన ప్రిస్టేజి ఏంగాను ?

"కిరసనాయిల్ స్టాక్ చెయ్యి. గ్యాస్ సేప్సిర్సిటీ ఉన్నదన్నానుగా" అని శ్రీహరి చెప్తున్నా.... కేర్‌లెస్‌గా ఉన్నందుకు వందోసారి తిట్టుకుంది. రెండురోజుల తరువాత క్యాంపునుంచి వచ్చిన శ్రీహరికి పండగ పూట గ్యాసు అయిపోయిన సంగతి. తరువాత గ్యాసు ఎంత తంటాలుపడి తెప్పించుకున్నదీ చెప్పింది భోజనం మధ్యలో. హోటల్సు కనుచూపుమేర దూరంలో కూడా

# ప్రిస్టేజి

లేవని గుర్తొచ్చి. ఆరోజు భోజనం చేశావా అని అడిగాడు ఆదుర్దాగా.

శ్రీహరి ఆదుర్దాపడుతుంటే లోపల సంతోషిస్తూ "పండగ కదా.... మా విశాల గులాబ్‌జామ్. లక్ష్మి బొబ్బట్లు. సౌజన్య పులిహోరా కష్టపడి అంతదూరం నుంచి పంపించారు. అవి తిని ఆ రోజు పస్తుండకుండా తప్పించుకున్నాను" అంది దిగులుగా మొహంపెట్టి.

భార్య పడిన అవస్థ తలుచుకుని జాలి పడ్డాడు శ్రీహరి. ఆమె పండగ పూట పస్తుండకుండా తెలియకుండానే సహాయపడ్డ మీనాక్షి స్నేహితురాళ్ళమీద కృతజ్ఞతా భావం వచ్చేసింది.

"పోనీలే పండగ పూట నీకు రకరకాల పిండివంటలు తినే ప్రాప్తం కలిగించారు. ఇప్పుడు గ్యాసు ఉందిగా.... మంచి పిండి వంటలు చేసి వాళ్ళకి పంపించు" అన్నాడు సిన్సియర్‌గా.

"ఇప్పటిదాకా ఆగుతానా.... ఆ రోజే పంపించేశాను" అంది మీనాక్షి కళ్ళు త్రిప్పుతూ.

"ఆ రోజు గ్యాసు రాలేదన్నావుగా.... ఎలా పంపించావు" అడిగాడు శ్రీహరి ఆశ్చర్యంగా.

"వాళ్ళకి ఒకళ్ళకొకళ్ళు తెలియదుగా అందుకని విశాల పంపిన వాటిలో కొన్ని సౌజన్యకి. సౌజన్య పంపిన పులిహోర కొంచెము లక్ష్మికి. లక్ష్మి పంపిన బొబ్బట్లు ఆరు విశాలకి పంపించాను. మర్నాడు ముగ్గురూ ఫోను చేసి నేను చేసి పంపినవి బ్రహ్మాండంగా వున్నాయంటూ మెచ్చుకున్నారండి...." అని ఆనందంగా చెప్తున్న మీనాక్షి మాటలు విని కొలమార్టింది





GOLD LINES
(718) 507-1222
(718) 507-1523
MAIL ORDERS ACCEPTED
CLOSED TUESDAYS

In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.

WE TRUST & RESPECT YOUR WORD WHY GO SOMEWHERE ELSE?
DO NOT SETTLE FOR LESS — BUY THE BEST

***37-08 74th Street, Jackson Heights, N.Y. 11372***


## ప్రపంచ పదులు

7

పూలంపైన విహరించే పిల్లగాలికి—[illegible] ముళ్ళుంటే బెదురుంటుందా?
గోపురంపై మెరిసే సూర్యకాంతికి—వెంట మబ్బులుంటే వెగటుంటుందా?
మైదానంలో పారే [illegible]—[illegible]
సుందరోన్నత [illegible] కులంపైన గురి వుంటుందా?
మానవతను పూజించే మంచి మనసుకు ఒకే మతంపైన బరి వుంటుందా?

8

[illegible] ఎముక వాలు మట్టిగుక్కను పలికించాలంటే
[illegible] వాలు [illegible] మొలిపించాలంటే.
[illegible] వ్యూహంకు విలువేముంది?
ఒక్క మెరుపు వాలు [illegible] దొరలించాలంటే.
ఒక్క చదువు వాలు పుడమి రెక్కను ఎగిరించాలంటే.
[illegible]

—డాక్టర్ సి. నారాయణరెడ్డి

డా. సి. నారాయణరెడ్డి

# తెలుగు జ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సాహిత్య పత్రిక

సంపుటి: 5 అక్టోబరు 1988 సంచిక: 10

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
**(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)**
1650 Ohio Avenue, North Brunswick, NJ 08902

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1988 & 1989**

**President**
Mr. Rama K. Chalikonda
(201) 937-6991

**Vice President & Chairperson, Community Affairs**
Mr. Mahesh Saladi
(718) 458-6290

**Secretary**
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick, NJ 08816
(201) 821-4268

**Treasurer**
Mr. Krishna Vemuri
(201) 249-8468

**Committee Chairpersons**

**Annual Events**
Ms. Madhavi Vemuri
(201) 251-4983

**Membership Services**
Ms. Prema Reddy
(201) 876-9138

**Special Programs**
Dr. M.D.N. Rao
(201) 627-8245

**Philanthrophic Projects**
Ms. Vijayalakshmi Chimmiri
(718) 445-6098

**Youth Activities**
Ms. Bharathi Kintala
(201) 580-0991



Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876



**We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.**


ఈ సంచిక గురించి: ఈ శతాబ్ది ప్రారంభంలో ఎంతోమంది మహనీయులు మన తెలుగు భాషను పునరుద్ధరించారు. అందులో గిడుగు రామమూర్తి పంతులు గారొకరు. 13వ పేజీలో ఆయన గురించిన వ్యాసంలో తెలుగు వాడుక భాషలో మార్పులు తెచ్చేందుకు ఆయన చేసిన ప్రయత్నాలను చెప్పాం. ఈ మధ్య మన మందరము ఇంగ్లీషులో ఆలోచించి తెలుగులో మాట్లాడుతున్నాము. ఈ మధ్య దిన పత్రికలలోనూ ఇంగ్లీషు మాటలను యధేచ్ఛగా తెలుగులో (వ్రా)యబడుతున్నాయి. పత్రికల ముఖ్యతే మన భాషను మరి బలహీనపరిచే ప్రమాదం ఏర్పడుతుంది. దీనికి మనం ఎంతో తోడ్పడుతున్నాం. ఇంగ్లీషు పదాలు లేకుండా తెలుగులో కథలు (వ్రా)యవచ్చునని నిరూపించారు భోగిని లలిత (12వ పేజీ) లో రచయిత. మన సంస్కృతి సాహిత్యాలను పోషించడం, వృద్ధి చేయడం మన విధులు. — కే.ర.

**రాబోవు కార్యక్రమములు**

మార్చి , 1989
– త్రిమూర్తి ఉత్సవం

ఏప్రిల్ 8, 1989
– ఉగాది సంబరం

విషయ సూచిక:


1. ప్రిస్టేజి ... కథ ... హేమామాలిని ........ 3
2. ప్రపంచ పదులు ... గేయం ... సి. నారాయణరెడ్డి ........ 3
3. అధ్యక్షుని తొలిపలుకు ........ 5
4. దసరా, భాగవత సప్తాహం ........ 7
5. బొట్టు ... కథ ... షేక్ రహమత్ భాషా ........ 8,9
6. Questions of the month --- KU RAO ........ 11
7. భోగిని లలిత ... కథ ... రాచకొండ విశ్వనాథశాస్త్రి ........ 12,13
8. గర్భగుడి కళ్ళు ... బంగారు సరోజినీదేవి ........ 14
9. చరిత్ర ... కథ ... శశిధర్ ........ 15
10. కూల్ డ్రింక్ పార్లర్ లో ... గేయం ... వాసు ........ 15
11. దేవాలయాల ప్రయోజనం ..... జయేంద్ర సరస్వతీ స్వామి ... 16
12. ఆలయాలలో మనుషుల నడవడి .. " ........ 16
13. గిడుగు రామమూర్తి ... పురాణం ........ 17
14. టిట్ ఫార్ టాట్ . కథ . ఎం.డి. సౌజన్య ........ 17
........ 18
15. రుబాయత్తులు ........ 19
16. దీపావళి ........
17. ఒక్క బొమ్మ ... కథ ... పెనుమాక నాగేశ్వరరావు ........ 21
18. ERA .. గేయం .... ఇందిర ........ 21
19. ఒక అవసరం .. కథ ... తిరుపతి గోవిందరాజులు ........ 22
18. షాక్ ట్రీట్ మెంట్ .. కథ ... ఉగర వెంకట నారాయణరావు ........ 23
19. మరువకూడని నిజాలు . గేయం ... రెడ్డి ........ 23
20. రెండు లోకాల పిట్ట .. కథ ... మధు: ఎస్. పి. ........ 25
21. రెండు గమకాలతో స్పందన .. గేయం .. టి. శ్రీరంగస్వామి ........ 26
22 ప్రతిఫలం .. కథ ... ఎన్. పి. రవూఫ్ ........ 27
23. పేర సైటులు .. కథ .. వాకాసి రామబ్రహ్మం ........ 27
........ 28
24. ఉక్కు కథ సత్యం శంకరమంచి ........ 28
25. ఋణ పలుకరింత .. గేయం .. కె. వరలక్ష్మి ........ 29
26. ANSWERS TO 20 QUESTIONS ........ 31
27. HINDU RELIGION --- VENKAT KANUMALLA ........ 32,33
28 వృత్తం .... కథ .... డి. సుజాత ........
29. ముత్యం ... గేయం ... రసరాగ రంగరాజు ........ 33
30
30. LIFE INSURANCE -- DAMA VENKAIAH ..... 34
31. MARRIAGE ADS ....... 35


*Your Membership is well appreciated.*


*EDITORIAL COMMITTEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V.R. Chary, Mr. Venakaiah Dama, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. M.D.N. Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.*



*Ad Donations: Cover Pages: $400, Full Page: $300, ½ Page: $175, ¼ Page: $100 per year. Year Starts in January. We will prorate the rates to December usually.*

*PLEASE PATRONIZE OUR ADVERTISERS......*


మన్మథోత్సవం
– సతీష్ బాబు
మచిలీపట్నం


**The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.**

# అధ్యక్షుని తొలి పలుకు

సెప్టెంబరు 17, '88 వ తేదీన, న్యూయార్కులోని రేచెల్ కార్సన్ ఇంటర్మీడియేట్ స్కూల్లో మన సమితి ద్వారా ప్రప్రథమంగా నిర్వహించబడిన వివిధ రీతులలో నృత్య పోటీలు జయప్రదముగా జరిగినవి. ప్రతి సంవత్సరము న్యూయార్కులో వినాయక చవితి సందర్భమున, మన యువతను, చిన్నారులను ప్రోత్సహించుటకు ఈ పోటీలను నిర్వహించవలెనని నిర్ణయింపబడినది. మన సంస్కృతీ సౌహార్ద్రములను పిల్లలలో పెంపొందించుటకు ఏర్పరచిన ఈ కార్యక్రమములో 90 శాతము మన సభ్యులు గాక, ఇతరులు, మన సభ్యేతరులు పాల్గొనడం ముదావహం. మనవారు లేకపోవడం శోచనీయం. ముమ్ముందు తమ పిల్లలను ప్రోత్సహించుదురని ఆశిస్తున్నాను. ఒకవేళ పోటీలలో పాల్గొనే ఇచ్ఛ లేని యెడల మామూలు ప్రదర్శన లివ్వవచ్చును. ఇదిగాక ఈ పోటీలలో బహుమతులకు మీ సహాయం వుంటుందనే అనుకొంటున్నాను. ఒక సంస్థ తరఫున గానీ, వ్యాపారము తరఫున గాని బహుమతులను ప్రతిపాదించవచ్చును.

నవంబరు 12న జరుగబోవు దీపావళి కార్యక్రమములో ఎక్కువమంది పాల్గొంటారని ఆశిస్తున్నాను.

చిరంజీవి పవన్ పోలేపల్లి యువకార్యక్రమములను నిర్వహించటానికి ఎన్నో సూచనలను, ప్రణాళికలను ప్రతిపాదించాడు. ఈ విధంగానే అందరూ తమ సహాయ సంపత్తులను అందచేయగలరని కోరుతున్నాను.

1989 ఉగాది చిన్నకథల పోటీ బహుమతులకు మీ ఆర్థిక సహాయం కావాలి. మీ విరాళాలను మన సంస్థ ఆఫీసుకు పంపించండి.

ఈ సంవత్సరము రాజ్యలక్ష్మీ అవార్డు గ్రహీత ఆచార్య సి. నారాయణరెడ్డి గారు. ఆయనను మన ఉగాది ఉత్సవ సమయమునకు మన సమితి సమర్పించు "తె.ఎ.ఫ్స.- జ్యోతి రత్న అవార్డు స్వీకరించుటకు ఆహ్వానము పంపబడుతున్నది. ముందు జ్యోతులలో వివరములను తెలుపగలము.

మీ సలహాలు మాకు కావాలి.

దసరా, దీపావళి శుభాభినందనలతో

— రామకృష్ణ చలికొండ అధ్యక్షులు

## వార్త

శ్రీ వెంపటి చిన్న సత్యంగారి పర్యవేక్షణలో మద్రాసులోని కూచిపూడి అకాడెమీ వారు "హర విలాసము", "క్షీర సాగర మథనము" అను రెండు నృత్య నాటికలను ఉత్తర అమెరికాలో ఏప్రిల్-మే, 1989 ప్రాంతంలో ప్రదర్శించుటకు ఉత్సాహము చూపుతున్నారు. ఈ బృందంలో 40 మందికి పైగా వుంటారు. ఈ బృహత్కార్యక్రమమునకు ఎంతోమంది సహాయం ఎన్నో రీతులుగా లభిస్తేనే సాధ్యమవుతుంది. వ్యక్తిగత సహాయాలు, విరాళాలు కావలసి వస్తాయి. ఈ కార్యసిద్ధికి సాయం చేయగలవారు లలిత కళాసమితి ట్రస్టీలనుగానీ, తెలుగు జ్యోతి సభ్యులనుగానీ సంప్రదించండి.

718-899-5959 OPEN SEVEN DAYS A WEEK

ALI ENTERPRISES

AUDIO VIDEO OUTLET, INC.

73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372

TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)

RETAIL . WHOLESALE . EXPORT

MAIL ORDERS EXECUTED PROMPTLY

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS



# DAMA VENKAIAH ASSOCIATES

TAXES, INSURANCE AND PENSION

SERVICES

**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**

(718) 762-7173
(718) 961-3654
(201) 463-0876

SEMINARS ON TAXES, INSURANCE
AND PENSION TOPICS

CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we will refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

# TELUGU CULTURAL CENTER

(A NON - PROFIT ORGANIZATION)

Cordially Invites You to a Grand Celebration of

## DASARA

Date: October 15, 1988

Time: 3:30 P.M.

Place: Conackamack Middle School
Whitherspoon Road, Piscataway, NJ
[Off Park Avenue which is readily accessible from Route 18 (River Road) or from Hoes Lane]
Public Telephone Number: (201) 699-9827

PROGRAM

3:30 P.M. Registration and Coffee-Tea
4:00-6:00 P.M. Cultural Program
6:00-8:00 P.M. Dinner

Cultural Program Includes

KUCHIPUDI DANCE

By

Mr. M. V. N. Murthy
Mrs. N. Deepika
Miss Keertana Sadananda

Desciples of Dr. Vempati Chinna Satyam
of Kuchipudi Academy, Madras, India

Donation: Members- $15 per family or $5 per person
Non-members- $6 per person
Children under age 12 free

R.S.V.P

Mrs. Syamala Dasika at (201) 247-4688, or
Mrs. Aruna Mangipudi at (201) 422-8440

## BHAGHAVATHA SAPTHAHAM

## భాగవత సప్తాహం

DISCOURSES ON BHAGAVATAM

BY DR. VENKAT KANUMALLA, Pomona, NY

A series of seven lectures will be delivered on the following seven consecutive Sundays, 2-5 PM in Rockland and Bergen counties. All are cordially invited to attend. For particulars please call, (914) 624-8393/(201) 445-8254/(914) 354-1687.

| Date | Residence of |
|---|---|
| October, 2, 1988: | Simatini & Sitaramaiah (201) 445-8254 |
| October 9, 1988: | Subhashini & B.S.Reddy (914) 357-5724 |
| October 16, 1988: | Prasuna & Janadhan Reddy (201) 947-5758 |
| October 23, 1988: | Lakshmi & P.S. Rao (914) 624-8393 |
| October 30, 1988: | Rani & Ranga Rao (914) 634-0620 |
| Nov'ber 6, 1988: | Aruna & Bharati (914) 623-0345 |
| Nov'ber 13, 1988: | Radhika & Ram (914) 634-4004 |

"భాగవత శ్రవణానందం
భక్తి, ముక్తి ప్రదాయకం"


# MADRAS SARI CENTER INC.

35-62 73rd Street, Jackson Hts., NY 11372
TELEPHONE: (718) 565-1202
By

**PADMINI KRISHNAMURTHY**

*Stockist in:*

- Kanchipuram & Dharmavaram Sarees
- Beautiful Japanese Polyester Sarees
- Corals, Jade, Pearls, Crystals etc.
- 24K Gold Coins, Bars, Bangles & Chains
- 22K Gold Jewellery—All Kinds

(Next to Udupi Restaurant)

**తెలుగు కళాసమితి న్యూజెర్సీ వారి 1988 విభవ ఉగాది మినీ కథల పోటీలో రు. 150 లు బహుమతి పొందిన కథ**



# బొట్టు

## షేక్ రహమత్ బాషా

అటు పల్లెటూరికీ, ఇటు పట్టణానికి మధ్య వారధికి ప్రతిబింబం ఆ వూరు. అటు గ్రామీణ వాతావరణానికి, ఇటు నాగరిక జీవితానికి మధ్య వూగిసలాడుతున్న ఓ మోస్తరు గ్రామం అది.

ఆ ప్రాంతానికి మకుటం లేని మహారాజు చిలకల చెంచురామయ్య. సింగరేణి గనులతో పోటీ పడినా ఓడిపోయే ప్రమాదమున్న అందం అతనిది. ఓ మినీ సైజు చెరువులాంటి పొట్ట. రంగులో రంగు కలిసిపోయి పరీక్షగా చూస్తేగాని కనుక్కోలేని జానెడు సైజు మీసాలు.

అతని శరీరంలో ఎవరికైనా కనిపించేది రెండే రెండు వస్తువులు. మొదటిది శరీరాన్ని అంటిపెట్టుకొని వుండే బట్టలు, రెండోది నుదుటిపై రూపాయి సైజు కుంకుమ బొట్టు. బాగా తేరిపారచూస్తే మెడ కింద కూడా ఓ బొట్టు కనిపిస్తుంది.

ఎండుగడ్డి వ్యాపారం మొదలు వడ్డీ వ్యాపారం వరకు అన్నీ తనే స్వయంగా చూసుకొంటూ వుంటాడు. ఈ మధ్యనే ఓ సైకిల్ షాపు కూడా తెరిచాడు. ప్రతి ఆదివారం ఓ జీవాన్ని కోయడం, దాంతో ఎంతో కొంత లాభాన్ని వెనకేసుకోవడం, కోళ్ళు, కూరగాయల మారుబేరం చేయడం అలవాటైపోయింది అతనికి.

వడ్డీ కట్టలేకపోయిన పకీరయ్య ఎడ్ల బండి తనపరమైపోయిందీ మధ్యే. మంచినీటికి జనమంతా కటకటలాడుతుంటే మెరుపులా వచ్చేసింది ఒక ఐడియా. ఒక సెకండ్ హాండ్ పీపా కొనేసి బండిలో బిగించేశాడు చెంచురామయ్య. దాంతో నీళ్ళ వ్యాపారం కూడా మొదలెట్టినట్లయింది.

రోజుకు కనీసం రెండొందల సంపాదన లేకుంటే నిదరేపట్టని స్వభావం అతనిది. సంపాదించడంలో ఎంత నిష్టగా వుంటాడో అంతకంటే ఎక్కువ నిష్టతో ఖర్చుపెడతాడు.

తెల్లవారగానే ప్లాట్‌ఫారం మీది రెండిడ్లీలతో సరిపెట్టుకొంటాడు. మధ్యానానికి, రాత్రికి కలిపి ఒకే సారి స్వయంపాకం మొదలుపెడతాడు. లేకుంటే ఇంధనం ఖర్చు పెరిగిపోయే ప్రమాదముంది. ఒకవేళ రాత్రికేమైనా నాలుగు మెతుకులు మిగిలితే తెల్లవారి ఇడ్లీల కోసం ప్లాట్‌ఫారం పైకి పోవాల్సిన అవసరమే లేదు. ప్రతి ముప్పై రోజులకో అగ్గిపెట్టె, ఓ సబ్బు బిళ్ళతో సరిపెట్టుకోవచ్చు.

వారానికో గుడ్డు. అదీ మధ్యానం సగం, రాత్రికి సగం. తన ఇంటి దగ్గరున్న బంకులో గుడ్డుకు పదిపైసలెక్కువ. అందుకే సైకిల్ వేసికొని బజారుకెళ్ళి స్వహస్తాలతో ఓ గుడ్డుకొని పది పైసలు వెనకేసికొంటుంటాడు.

శుభకార్యాలకు ఎవరు పిలిచినా తప్పకుండా వెళ్ళి కడుపు నిండా భోంచేసి రేషన్ మిగుల్చుకొనే అలవాటు అతనిది.

ఉదయం లేచింది మొదలు రాత్రి కునుకు తీసేంత వరకు బొట్టు లేకుంటే సహించదు పాపం ఆ భక్త పుంగవునికి. నిద్దుర లేస్తూనే స్నానం అయిందనిపించాక వేప బంక అతికించి దానిపై కుంకుమ బొట్టు పెట్టుకోవడం అతని నిత్యకృత్యమై పోయింది. అతి పవిత్రమైన కుంకుమను వృధాగా ఖర్చుపెట్టే మనస్తత్వం కాదతనిది.

సర్వవేళలా బొట్టును ఆరాధించే చెంచురామయ్య పుట్టి బుద్దెరిగి ఒక్క పావలా కుంకుమ కూడా కొనలేదంటే ఎవరూ నమ్మరు. తీరిక దొరికినప్పుడల్లా ఏ గంగమ్మ గుడికో, పోలేరమ్మ గుడికో పోవడం, అక్కడి నుంచి కుంకుమ పొట్లం తెచ్చుకొని జాగ్రత్తగా భద్రపరచడంలో అందరూ అతని ముందర దిగదుడుపే.

ఇన్ని కండిషన్లతో కాపురం చేయలేని తారుడబ్బా చెంచురామయ్య భార్య ఏనాడో ఎదురింటి గంగులు గాడితో లేచిపోయి 'హమ్మయ్య' అని వూపిరిపీల్చుకొంది.

ఏ మాత్రం అనుబంధాలు, రక్త సంబంధాలు లేని చెంచురామయ్య సంపాదన రోజు రోజుకూ వడ్డీ కాసుల వాడి హుండీలాగా కళకళలాడసాగింది.

అన్నీ మంచి లక్షణాలే వున్న చెంచు రామయ్యకు అప్పుడప్పుడూ ఆడగాలితో సేద తీర్చుకొనే ఒక పాడు అలవాటు కూడా వుంది. అదీ బేరసారాలు నిక్కచ్చిగా తేల్చుకొన్న తర్వాతే రంగంలోకి ప్రవేశించేవాడు.

** ** ** ** *

రాత్రి తొమ్మిదయింది. పెళ్లి కొడుకులా ముస్తాబై మంచి హుషారులో వున్నాడు చెంచురామయ్య. అరువు తెచ్చుకొన్న పౌడర్‌ను ముఖానికేసి బాగా పట్టిస్తున్నాడు. చాలా రోజుల తరువాత సాహసం చేసి అద్దంలో ముఖం చూసుకొన్నాడు. 'ఎలక తోక తెచ్చి యాడాది వుతికినా నలుపు నలుపేగాని తెలుపుగాదు' అన్నట్టు వెక్కిరించింది తన ప్రతిబింబం. తనకే అసహ్యం వేసేసరికి ఇక ముందెప్పుడూ తన ముఖాన్ని చూడనేకూడదనుకొన్నాడు.

ఎవరి కోసమో ఎదురు చూస్తున్నాడు చెంచు రామయ్య. మాటిమాటికి తలుపు దగ్గరకెళ్ళి చూస్తున్నాడు. కొంతసేపటికి వూహించిన ప్రకారం ఓ రిక్షా వచ్చి ఆగింది తన ఇంటి ముందు. రిక్షాలోని ఆకారాన్ని లోపలికి రమ్మని ఆహ్వానిస్తూ సైగ చేశాడు.

రోడ్డుపై జన సంచారమేమీ వున్నట్లు లేదు. 'హమ్మయ్య' అని వూపిరి పీల్చుకొన్నాడు చెంచు రామయ్య.

రిక్షాలో నుంచి ఓ అందాల భరిణ దిగి వయ్యారంగా నడుచుకొంటూ లోపలికెళ్ళింది. లైటు వెలుతురులో ఆమె ముఖం చూసేసరికి దిమ్మతిరిగి పోయింది చెంచు రామయ్యకు. మెర్క్యురీ లైటులా వెలిగిపోతోంది ఆ సుందరి. ఆమె కౌగిట్లో చేరి తన ఆకలి తీర్చుకొనడానికి వువ్విళ్లూరుతున్నాడు చెంచురామయ్య.

నిక్కచ్చి చెంచురామయ్య నిక్కచ్చిగా బేరం మొదలెట్టాడు. ఈ గోజులాటలో అర్ధగంట దాటిపోయింది. ఆ తర్వాతగాని ఓ బేరానికి చేరుకోలేకపోయాడు చెంచురామయ్య. దాంతో ఆ సుందరి తనదైపోయింది ఆ రాత్రికి.

తన ఇంటి ముంగిట్లోని మల్లె పందిరి నుంచి విడదీసిన పూలన్నీ సాయంత్రమే అమ్మగా మిగిలిన అరపావు మల్లెలు పరుపుపై పరిచాడు చెంచురామయ్య. ఒక నెలనాళ్ళ నుంచి స్త్రీ పొందుకై పరితపిస్తున్న తను ఇక ఒక క్షణం కూడా వృథా చేయకూడదని నిర్ధారించుకొన్నాడు. క్షణంలో ఆ సుందరాంగిని వివస్త్రనుచేసి ఆంబోతులా ఆమెపై పడి ముప్పై రోజుల ఆకలి ఒకేసారి తీర్చుకొన్నాడు చెంచురామయ్య.

పన్నెండు దాటింది. తన అందాలతో చెంచురామయ్య ఆకలి తీర్చిన సుందరాంగి లేచి చీర కట్టుకొంది. వెళ్ళడానికి సిద్ధమవుతూ తన నుదుటిపై నున్న బొట్టును చెరపడానికి చేయెత్తింది. ఒక్క పరుగులో ఆమెను సమీపించాడు చెంచురామయ్య. ఆమె బొట్టు చెరిపేస్తుంటే కుంకుమంతా తన చేతిలో పడేటట్టు చేతిని అడ్డంగా పెట్టాడు. దాన్ని భద్రంగా తీసి తన కుంకుమ డబ్బీలో పదిలం చేసికొని ఒక వెర్రి నవ్వు నవ్వాడు. అతని కక్కుర్తికి వళ్ళు మండిపోయింది ఆవిడకు. "డబ్బులొద్దా బుజ్జీ" అని అడిగాడు చెంచురామయ్య నేరుగా వెళ్ళిపోతున్న ఆ సుందరాంగిని చూచి.

"నువ్వే వుంచుకో. నిన్ను కాల్చడానికి పనికొస్తుంది" అంది సుందరాంగి. సమ్మెట పోటు పడినట్లయింది చెంచురామయ్యకు.

"పసుపు కుంకుమలకు ఏనాడో దూరమైన నేను నా బిడ్డకోసం పడుపు వృత్తి మొదలెట్టినప్పుడు బాధ పడలేదు నేను. విధవనై వుండి పవిత్రమైన బొట్టును అపహాస్యం చేస్తున్న ప్రతి రాత్రీ బాధపడలేదు. కాని మలినమైపోయిన నా శరీరం నుండి కుంకుమ రాల్చుకొని దాచుకొన్న నీ నీచపు బ్రతుకు చూచి బాధపడుతున్నాను. కుక్క కన్నా హీనమైన నీ బతుకు చూసి బాధపడుతున్నాను. నీ డబ్బుతో నా బిడ్డకు పట్టెడు మెతుకులు పెట్టినా అది తప్పకుండా శపీమని చస్తుంది. ఛీ పాడు బతుకు" అంటూ తలుపు తెరుచుకొని చక్కా వెళ్ళిపోయింది సుందరి.

ఆమె మాటలు కొద్దిగా బాధ కలిగించినా తన చేతి నుండి ఆమె చేతిలోకి వెళ్లాల్సిన ఇరవై రూపాయిల నోటు తనదగ్గరే మిగిలిపోవడంతో ఆనందపడిపోయాడు చెంచురామయ్య.

**




విన్నావా అమ్మాయికి కట్నం లేకుండా వరుడు దొరికాడట - నిజమేనా, కమలా? – అని వాకబు చేసింది వనజ.

"నిజమేనమ్మా, కట్నం పుచ్చుకుంటే నేరమని ఫ్రిజ్జూ, టివీ, స్కూటరూ, గాడ్రెజ్ ఫర్నిచరూ కోరాడు" . . .

రాజబాబులో ఓ నిర్మాత "మేం తీయబోయే రెండు చిత్రాలలో మీరుంటారు. మొదటి చిత్రానికి మేమిచ్చే పారితోషికం కన్నా రెండో చిత్రానికి మీకు రెట్టింపు ఇస్తాం ఏమంటారు?" అన్నాడు.

"మంచిదే. అయితే మీ రెండో చిత్రానికి కాల్‌షీట్లు ఎప్పట్నుంచి కావాలి?" వెంటనే అడిగాడు రాజబాబు.

** ** **

ఒక నటునితో ప్రతి సెట్‌కూ హాజరయ్యే ఓ నవిలేని పుల్లయ్యను చూసి అల్లురామలింగయ్య "నాదు నాయనా! నువ్వేదైనా పనికోసం ప్రయత్నించకూడదూ?" అన్నాడు.

"ఎందుకు?" అన్నాడు పుల్లయ్య.

"బాగా డబ్బు సంపాదించవచ్చు కదా!"

"ఊ... సంపాయించి"

"బ్యాంకులో నిలువ వేయవచ్చు."

"ఆ... నిలువ చేశాక."

"అప్పుడు ఏ చీకూ చింతాలేకుండా హాయిగా విశ్రాంతి తీసుకోవచ్చు కదా?"

"అయితే, ఇప్పుడు మాత్రం నేను విశ్రాంతి తీసుకోవడం లేదేమిటి?" అని (ఆ) పుల్లయ్య అనే వరకీ, రామలింగయ్య తెరిచిన నోరు మూయకుండా అలాగే వుండిపోయాడు కొంతసేపటి వరకు.

** ** **

నిర్మాత, దర్శకులైన పి.పుల్లయ్యగారు చాలా కలుపుగోరు మనిషి, చమత్కారి. అయితే ఆయన హాస్యం కొద్దిగా ముతకగా వుంటుంది.

ఓ సారి కొత్తగా పెళ్ళయిన ఓ బాల హీరో ఆయన పిక్చర్‌లో నటిస్తూ, షూటింగ్ మొదలుపెట్టిన ఒక గంటలోపునే "సార్! ఈ రోజు మా ఆవిడ ప్రసవించే రోజు. నన్ను ఈ షాట్‌తో పంపించెయ్యాలి. నర్సింగ్ హోమ్‌కు వెళ్ళాలి" అంటూ అల్టిమేటమ్ జారీ చేశాడు.

దానితో తలమునిగిన పనితో తబ్బిబ్బవుతున్న శ్రీ పుల్లయ్య "నాయనా! కాల్ షీట్ రోజున నువ్వు వుండాలిగాని, రిలీజు డేట్‌లో నువ్వెందుకోయ్?" అని ముద్దుగా కోప్పడ్డారు.

"గురువుగారూ! మన సాహిత్యంలో ఎప్పుడూ గెలుపును స్త్రీ లింగంలో వర్ణిస్తారెందుకండీ- 'జయలక్ష్మి... విజయలక్ష్మి- నిన్ను వరిస్తుంది' అదీ ఇదీ అంటూ?" అని అడిగాడు బ్రహ్మచారిగా వున్నప్పుడు చంద్రమోహన్ ఆరుద్రగారిని.

"పెళ్ళయితే ఎందుకో నీకే తెలుస్తుంది నాయనా!" అన్నాడు సంసారి అయిన ఆరుద్ర.

** ** **

బద్దిగం పాండురంగారెడ్డి


CHAND PALACE

FINE EXOTIC INDIAN CUISINE

Enjoy Authentic Indian Tandoori Entrees Brought Sizzling To Your Table From Our Charcoal Clay Ovens

• SEAFOOD • VEGETARIAN • MEAT DISHES

Prepared With Mild, Medium Or Hot Spices

Rated "VERY GOOD" By The N.Y. TIMES 1987

Enjoy Our Special Buffet Lunch Wednesday & Friday

BRING YOUR OWN WINE

539-7433

79 Washington Street, Morristown (Route 24 West)

$6.00 OFF
ANY DINNER CHECK For 2 Or More People
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

$3.00 OFF
ANY LUNCHEON CHECK ($10.00 And Up)
Excluding Buffet
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

$3.00 OFF
ANY TAKE-OUT ORDER ($10.00 And Up)
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

**PROFESSIONAL ASTROLOGICAL SERVICE**

COMPUTERIZED COMPATIBILITY MATCHING

**A VERY CONFIDENTIAL LISTING**

**free introductory offer**

**జ్యోతిష ఫలితములు**

జాతకములను పంచాంగపద్ధతిలో వ్రాసియిచ్చుట,
వివాహ, ఉపనయన, గృహప్రవేశములు మున్నగు
శుభకార్యములకు ముహూర్తము పెట్టుట, రాశి
ఫలితములు వ్రాసి యిచ్చుట మొదలగునవి.
ఉచితప్రవేశరుసుము. పేరు, నక్షత్రము, జన్మ
దినము మొదలగు వివరములు దిగువ చిరునా
మాకు పంపండి.

For Details: Send name, Date of Birth, Place of Birth, Birthstar etc. to

**ACMS/IIDI**
**P.O. BOX 598**
**BARDONIA, NY 10954**

# Livingston Pediatrics

(Limited to infants, children & adolescents)

## RAMALAKSHMI YERRAMILLI M.D.

*******************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
*******************************************

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSIWCK
NJ 08901

(201) 246-7171

85 BRUNSWICK WOOD DR.
EAST BRUNSWICK
NJ 08816

(201) 238-6644

WEEKEND AND EVENING HOURS AVAILABLE

###########################################

WATER -- THE WAY IT USED TO BE

NSA BACTERIOSTATIC WATER TREATMENT UNITS

* Costs less than 3 cents per gallon!
* 3 year Home Warranty!
* Can buy on Easy Installments!
* Answer to cleaner and safer water!
* Removes Chlorine, Bad Taste, Odors!
* Inhibits bacterial growth within the unit!
* No filters change ever!
* Price range $49 (portable) to $539 ( Whole House)

For Further Information and Free Brochure

Contact: Ramesh, Cartwright & Associates
32 Hadler Drive, Somerset,
New Jersey 08873.
(201) 819-4668

Name: ______________________________

Address: ______________________________

______________________________

Phone: ______________________________

Profession: ______________________________

###########################################

**RAO S. KALLURI**

Accountant

OFFERS PROFESSIONAL SERVICES

IN

* Accounting
* Book Keeping
* Payroll Taxes
* Income & Sales Tax

32 Valiant Road
East Brunswick
New Jersey 08816
(201) 390 - 9123

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, every month, some interesting questions will be asked and answers provided elsewhere in this issue.
This month's topic is about countries of the world, on a wide variety of subjects. Please don't be disheartened if you miss correct answers.

1. All countries that end in "guay" are in which continent ?
2. All African countries allow bigamy/polygamy except which one ?
3. Which two countries in S.America have their capitals made up of same number of letters as their country ?
4. Name the top three countries with busiest airports.
5. Name the only country which is 10 times long as its width...
6. When did Phillipines become independent?
7. Which is the only European country which has a colony in S.American mainland ?
8. Which Asian country does not allow handicapped people in their capital
9. Which countries make the "French Indo-China" ?
10. Which European countries (top 4) manufacture wine ?
11. Before WW II, Poland was partioned 'out of existance' by which three countries ?
12. Which is the only Central American country with English as the official language ?
13 Which countries of Middle East are partners in OPEC ?
14. What is the official language(s) of Phillipines ?
15. Which country produced warplanes first ?
16. 95% of this popular winter resort islands is uninhibited - which one?
17. What is the average height of Tibet ?
18. Amongs all countries which have a coastline, which has the shortest ?
19. Name the major world power which averages only one car for more than 3000 people even now.
20. Which is the first country which gave voting rights to women ?

For answers please see P......

**With Best Compliments From**

*"For a fare deal ........" dial*

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"...................

**I A T A**

**SKYLINE INTERNATIONAL TRAVEL CORP.,**
307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

*For more information please call:-*
*Mr.VIVIAN*
*Chairman*

*Tel : 212-573-9016*
*212-370-9392*
*Telex : (ITT) 4941370*
*(answer back) SKYLINE*



# అభాగిని లలిత

— రాచకొండ విశ్వనాథశాస్త్రి

"కృష్ణారావూ! విశ్వాసరావు భార్య లలిత సముద్రంలో పడి ఆత్మహత్య చేసుకుందట విన్నావా?" అన్నాను నేను సిగరెట్టు పీలుస్తూ వాలు కుర్చీలో కూర్చున్న నా స్నేహితుడితో. కాని వాని ముఖంలో ఏ మాత్రమూ ఆశ్చర్య చిహ్నాలు కనబడలేదు.

"ఇస్, ఇల్లా జరుగుతుందని నేను మొట్ట మొదటినుంచీ అనుకున్నా"నన్నాడు.

నా కాశ్చర్యం వేసింది. "ఏ కారణం వల్ల అనుకున్నావు? నీ కామె గురించి కొంత తెలిసి నట్లుంది. నాకు చెప్పు."

కృష్ణారావు కొంతసేపాలోచించి ఇలా చెప్పాడు:

"లలితని దాదాపు పాతిక సంవత్సరాల నుంచి నేను ఎరుగుదు. అప్పుడామెకి పదిహేను సంవత్సరాలు. నిండు యవ్వనంలో వుంది. గొప్పవారింటి బిడ్డ. ఏ విధంగానూ ఆమెకు లోపం లేదు. అప్పటికప్పుడే తల్లిదండ్రులు పెళ్ళి గురించి ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ సమయంలో కొన్ని సంఘటనలు జరిగాయి. మధుసూదనుడనే స్నేహితుడు నాకొకడు వుండేవాడు. వాని గురించి తలచుకుంటే నా కళ్ళు చెమ్మగిల్లుతాయి. అదొక విధమైన విచారం నన్ను మింగేస్తూ వుంటుంది. వానిని మరచిపోదామని చూస్తాను. కాని మరపునకు రాడు. పుట్టడం బీద కుటుంబంలో పుట్టేడు. కాని గుణాల్లో హరిశ్చంద్రుడంతటివాడు. ఎన్నో కష్టాలు గట్టెక్కి బి.ఎ. వరకు వచ్చేడు. ఒకనాడు లలితను ఏదో సందర్భంలో కలుసుకున్నాడు. చూచీచూడడంతో వాని మనస్సు ఆమె యందు లగ్నమయింది. ఆమె కూడా వీనిని ప్రేమించింది. ఆమె తల్లిదండ్రులకి తెలియకుండా యిద్దరూ అనేక పర్యాయాలు రహస్యంగా కలుసుకున్నారు. కాని ఈ రహస్యం ఎన్నాళ్ళు దాగుతుంది? అందులోను లోకులు లలితా మధుసూదనుల గురించి అనేక విధాలుగా చెప్పుకోసాగేరు. అది ఆనోటా ఆనోటా లలిత తల్లిదండ్రుల చెవిని పడ్డది. తండ్రి ఆగ్రహంతో కొట్టేడని కూడా విన్నాను. తల్లిదింకా సాధు స్వభావం. కుమార్తెని పిలిచి నచ్చచెప్పింది తొందరపాటుతో ఏ పనీ చెయ్యవద్దని. మధుసూదనుడు బీదవాడు. భార్యని ఎలాగ పోషించగలడు? ఆమె కోరికలేమీ తీర్చలేడు. ధనం లేనిదే ఏ విధంగా సౌఖ్యపెట్టగలడు? లలితకు బోధనలన్నీ బాగా నాటేయి. అవును; నిజమే. మధుసూదనుడు తనను ఏ విధంగా పోషించగలడు? వానిని ప్రేమిస్తే ప్రేమించింది. కాని పెళ్ళాడి తిండి లేక చావగలదా?

కొద్దిరోజుల్లోనే ఈ విశ్వాసరావుకిచ్చి వివాహం చేయడం స్థిరపడ్డది. మధుసూదనకీ బోగట్టా తెలిసింది. తన చెవులని తనే నమ్మలేకపోయాడు. లలిత తననింత అన్యాయం చేస్తుందా అనుకున్నాడు. ఆమెని ఒకనాటి సాయంకాలం కలుసుకుని విశ్వాసరావును పెళ్ళి చేసుకోవడం నిజమేనా అని ప్రశ్నించాడు. లలిత సమాధానం చెప్పలేదు. అవునని మెల్లగా సంజ్ఞ చేసింది. దానితో మధుసూదనుని ఆకాశ హర్మ్యాలన్నీ నేలమట్టమయిపోయేయి. ఆ సాయంకాలం అస్తమిస్తున్న సూర్యుడిలాగే వాని ఆశలన్నీ అస్తమించాయి.

లలితా విశ్వాసరావుల వివాహం జరిగిపోయింది. అప్పటినుంచే మధుసూదనుడు పాడైపోయేడు. వానిలో వున్న ఉత్సాహమంతా అడుగంటిపోయింది. దిక్కులేని పక్షిలాగా ఊరల్లా తిరిగేవాడు. చదవడం మానివేయడం వల్ల బి.ఎ. ప్యాసు కాలేకపోయాడు. అటు తర్వాత క్రమంగా మంచం పట్టేడు. లేవడానికి శక్తి లేదు. రోజూ జ్వరం తగుల్తూంది. చేతిలో పైసా లేదు. రెండు రోజులు త్రాగడానికి మంచి నీరిచ్చేవారు లేక పడివున్నాడంటే నమ్ము- ఈ విషయం తెలిసి ప్రతి

దినం వెళ్ళి నేను ఉపచారాలు చేసేవాడిని. డాక్టర్ని తీసుకువచ్చి చూపించేను. ఏమీ లాభం లేదని పెదవి విరిచి వెళ్ళిపోయాడు. ఇటువంటి స్థితిలో వున్నా ఇతర స్నేహితులలో ఒకరైనా రాలేదు. కొందరు తినడానికి లేని వాడికి ప్రేమ ఏమిటని పరిహాసం చేసేరు. కొందరు నటన అన్నారు. లోకంలో బీదవాడవడంతోటే ఎన్ని కష్టాలైనా పడాలి. ఎందరి పాదాలైనా పట్టుకోవాలి. ఎందరి చేతనైనా తిట్లు తినాలి. బీదవాణ్ణి ప్రతీవాడు నీచంగా చూస్తాడు. వారిని మనుష్యుల కింద పరిగణించరు.

మామూలు ప్రకారం ఒకనాడు సాయంకాలం మధుసూదనుని గదికి వెళ్ళేను. ఆనాడు రోజూకన్న జ్వరం, దగ్గూ, నీరసం హెచ్చుగా వున్నాయి. స్పష్టంగా మాటలాడలేకపోయేడు. ఏదో చేతుల్తో సంజ్ఞ చేసేడు కాని నాకేమీ అర్థమవలేదు. ''ఏమైనా కావాలా'' అని అడిగేను. ''లలిత'' అన్న ముక్క అతి ప్రయాసతో నోటినుంచి వెలువడ్డ . వాని భావం గ్రహించేను. వాని జీవిత సమాప్తి సమీపిస్తూంది. లలితని ఒక్క పర్యాయం చూడడం వాని కడసారి కోరిక. అది తీరకపోతే వానినే కాదు, నన్ను ఆజన్మాంతం అది వేధిస్తూ వుంటుంది. వెంటనే లలితని పిలవడానికి వెళ్ళేను. కాని ఆమె ఇంటిలో లేదు. నిరాశతో తిరిగి మధుసూదనుని దగ్గరకు వచ్చాను. ఆ సాయంకాలపు దృశ్యం నేనెన్నటికీ మరువలేను. తలుపు చప్పుడు కాగానే బరువైన కళ్ళు నావైపు త్రిప్పేడు. కాని అవి నావైపు కావు, నా వెనుక ఎవరైనా వున్నారేమో అని ఆతృతతో చూస్తున్నాయి. లేకపోవడం చూచి నిస్పృహతో తిరిగి మూసుకున్నాయి. మంచాన్ని సమీపించి 'లలిత ఇంటిలో లేద'ని చెప్పేను. నా మాటలేవీ వాని చెవిని పడలేదు. కిటికీ ద్వారా వాని ముఖం మీద పడుతున్న సూర్యకిరణాల కాంతి క్రమంగా క్షీణించిపోతూంది. దానితో పాటు నా స్నేహితుని ముఖ కాంతి కూడా మెల్లమెల్లగా అదృశ్యమయిపోయింది.''

ఈ రీతిగా చెప్పి కృష్ణారావు వూరకున్నాడు. వాని కళ్ళంట దుఃఖాశ్రువులు రాల్తున్నాయి. కొంతసేపటికి గొంతు సవరించుకొని చెప్పడం ప్రారంభించేడు.

''పోనీ, విశ్వాసరావుని వివాహమాడిన లలిత ఏమైనా సుఖపడదా? విశ్వాసరావు ధనవంతుడే. కాని ధనంతో సుఖం వస్తుందా? అదే నిజమయినట్లయితే ప్రపంచములో వున్న ధనికులంతా సుఖంగా వున్నారా? లలిత మాటా అంతే; ధనంతో పాటు సౌఖ్యం కూడా వస్తుందనుకుంది. కాని తన ఊహ పొరపాటని త్వరలోనే తెలుసుకోగలిగింది. చదువూ, సంధ్యా లేదు. సుగుణ మన్నది ఏ కోశాన్ని వెదకినా లేదు. లలితని ప్రారంభంనుంచీ ఏవగించుకునేవాడు. ఆమె సౌందర్యం వాని నాకర్షించలేదు. అతడు లలితను వదిలి రామామణి వలలో చిక్కుపడ్డాడు. క్రమంగా మద్యం అలవడ్డది. లలితకి అతనిని చూడడమే అరుదైపోయింది. ఇంటికి వచ్చినప్పుడు ఈ చెడు బుద్ధులు మానమని బోధించేది. దానికి బహుమతి తిట్లు, తన్నులు.

ఈ రీతిగా పది పన్నెండు సంవత్సరాలు గడిచేయి. లలిత కిద్దరు కుమారులు. మోహనుడు, రామారావు. విశ్వాసరావు ఎన్ని అగచాట్లు పెట్టినా వీరిద్దరినీ చూచుకుని కాలం గడుపుతూ వుండేది. కాని భర్త పెట్టే బాధలు తగ్గలేదు సరికదా ప్రతి దినం హెచ్చవుతున్నాయి. వాని చేతిలో పైసా లేదు. ఉన్నదంతా రామామణి చేతిలో కొంత పోసేడు. సారా సీసాల క్రింద కొంత వెదచల్లేడు. ఆస్తినంతా భూములు, ఇళ్ళు మొదలుకుని ఇంటిలో పాత్ర సామగ్రి వరకు అన్నీ అమ్మివేశాడు. ఈ వ్యవహారమంతా చూసి రామామణి గడప త్రొక్కనివ్వలేదు. ఆ క్రోధం మీద భార్య ఏదో అన్నదని ఆమెని, పిల్లల్ని రాత్రి వీథిలోకి తరిమివేశాడు. అప్పుడు నేను సినిమా నుంచి వస్తున్నాను. అది చలి కాలం. అందులోనూ ఆనాడు చలి మరీ యెక్కువగా వుంది. మంచు దట్టంగా కురుస్తూంది. లలిత, రామారావు రోడ్డుమీద పడి వున్నారు. ఇద్దరి దేహాలూ ఆ దుర్మార్గుడు కొట్టిన దెబ్బల చేత కాబోలు రక్తాలు కారుతున్నాయి. మోహనరావెక్కడా కనిపించలేదు. వారిని నా నివాసానికి తీసుకుని వచ్చి నా భార్యచేత ఉపచారాలు చేయించేను. ఆ మర్నాడు కూడా మోహనరావు కనిపించలేదు. తండ్రి పెట్టిన బాధలు సహించలేక దేశాల పాలయిపోయేడు.

గోరుచుట్టు మీద రోకటి పోటు లాగు ఈ దెబ్బతో లలిత భూపతితమయిపోయింది. ఇద్దరి కుమారులను చూసుకుని ఆనందించే ఆమెకిక దుఃఖం తప్ప సుఖం ఎక్కడిది? ఈ విషయం ఇలాగుండగా ఒకనాడు విశ్వాసరావు అకస్మాత్తుగా చనిపోయేడు. దానితో లలిత కష్టాలు కొన్ని గట్టెక్కేయనుకున్నాను. కాని నా ఊహ పొరపాటు. ఆమె కష్టాలు ద్విగుణీకృతమయ్యేయి. తినడానికి తిండి లేదు. కట్టడానికి గుడ్డ లేదు. వుండడానికి ఇల్లు లేదు. ఒక కుమారుడు దేశాంతరగతుడైపోయేడు. రెండవ కుమారుని వల్ల సుఖిస్తుందనుకున్నాను. కాని విధి వానిని కూడా ఆమెకు దూరం చేసింది. టైఫాయిడ్ జ్వరం తగిలి, తగిన పరిచర్య లేక మొన్ననే రామారావు తండ్రి త్రోవ పట్టాడు. ఈ దుఃఖం లలిత సహించలేకపోయింది. నిన్నటినుండీ ఆమెనెవరూ చూడలేదు. ఇప్పుడు ఆమె శవం సముద్రంలో తేలింది.''

కృష్ణారావు ఏదో ఆలోచిస్తూ విచారంగా కూర్చున్నాడు. నేను మెల్లగా బయటికి వచ్చాను.

---

*జులై 30 శ్రీ రావిశాస్త్రి జన్మదిన సందర్భంగా శ్రీ చలసాని ప్రసాద్ సేకరించిన 'అభాగిని లలిత' (చిత్రగుప్త-పక్షపత్రిక, 1-12-1938 నుంచి) పునర్ముద్రిస్తున్నాము.*

*—ఎడిటర్*

ఒక్క ఇంగ్లీషు పదము లేని తెలుగు కథ . . . . . . కె.వి.

# గళ్ళనుడికట్టు - ఆధారాలు:

బంగారు సరోజినీదేవి
ROSLYN, NEW YORK





## అడ్డము

1. రాతి మీద మెరిసే బంగారం
7. బౌద్ధ సన్యాసి
10. మనిషిలో ఆఖరు లోపించింది.
9. యాదృచ్ఛికము - కలగాపులగం.
11. శమదమాది సద్గుణములు.
15. తిరుగబడిన యుగము
16. సగం తిరుగబడ్డది
18. ఏకాంకిక
20. పాలలో వేసే గడ్డి, జున్ను కని.
22. ఫాలభాగము
24. చెవికి ధరించు నగ
25. క్రమము తప్పిన బృహస్పతి
26. విగ్రహం చేయాలంటే ఇది పోయాలి
27. భోట
28. ఒక మాలికలో నాల్గవ వంతు
29. కలగాపులగమైన పద్య వృత్తము
31. పొంచి, ... తలక్రిందులయింది.
33. అకమకమైన అన్నయింటవాసాలు
34. ధాన్యము
35. భాగవత కర్త
36. నమస్కారము.

## నిలువు

1. కృష్ణుడు, పామును చంపినవాడు
2. స్పృశించి
3. బంత్రు మట్టు
4. సంగీత విద్వాంసురాలు
5. కారములో ఆది లేదు
6. దేహము
7. సుల్తానుల రాజవంశము. కొంచెం మార్పు చెందింది.
8. ఆఖరు లేక తిరుగబడ్డ మునీశ్వరుడు
12. మనసు.
13. కాచి బెట్టు
14. గృహములో బాధ, పద్యపాదము
17. భయము
19. గాఢమైన నిద్రకాదు
20. తిరుగబడ్డ ఓ సా
23. కలగాపులగమైన మేష్టారి మాట.
27. చేపల నదీనిలో పట్టు తెరు
30. తిరుగ మారదిమసు
28. పారిజాతాపహరణ కర్త
30. నెయ్యి మూలపదార్థము
32. బ్రహ్మ

(జవాబులు 33వ పేజీలో).

ఏమండీ జోగారావు ఉన్నాడా?

'లేరు - జైలు కెళ్లారండీ'

'అయ్యో, జైలు కెళ్లారా? మీరేమీ భయపడకండి, దిగులు పడకండి - పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాలి. మీరు దిగులుగా వుంటే, పిల్లలు భయపడతారు.... ఎప్పుడు విడుదలవుతారట?'

'జైలులో ఎలక్ట్రిషియన్ పోస్టు వచ్చిందండీ - భోజనానికొస్తారు, కాసేపాగితే'

—యన్ రామకోటేశ్వరరావు, వినుకొండ


# The Fastest Way For Your Savings To Grow...

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-7250
**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

## తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)వారు 1988 ఉగాదికి నిర్వహించిన కథల పోటీలో 300 రూపాయిలు బహుమతి పొందిన కథ




**2088** జనవరి 1.

35 సంవత్సరాలు నిండాయి నాకు.

రేపే నా వివాహం.

కట్నం 10 లక్షలు. అమ్మాయి ఓ మాదిరిగా వుంటుంది. పెద్ద చదువుకో లేదు.

నా స్నేహితులలో చాలామందికి ఇంకా పెళ్ళి కాలేదు. నా అందాన్ని చూసి నన్ను వరించిందట ఆ అమ్మాయి. 15 లక్షలు ఇస్తామని కూడా వచ్చారట కొంతమంది.

వందమంది అబ్బాయిలకు కనీసం ఏభైమంది అమ్మాయిలు కూడా లేరు ఈ రోజుల్లో.

మగజాతికి పట్టిన ఈ కష్టానికి కారణం దూరాలోచన లేని పెద్దవాళ్ళు, వాళ్ళకి పెద్దవాళ్ళు.

పెళ్ళి ఖర్చులు, అలక పాన్పులు... ఇంకో 5 లక్షల దాకా అయింది. అప్పులు కూడా చేశాను.

* * *

2089, జనవరి 1.

మా ఆవిడ నెల తప్పింది.

ఆడో, మగో తెల్సుకోవాలంది మా ఆవిడ.

ఎవరైతే ఏముందిలే అన్నా వినిపించుకోలేదు.

ఆడపిల్లయితేనే గర్భాన్ని వుంచుకుంటానంది.

ఎంతో చెప్పి చూశాను. కాని పట్టు వదల్లేదు. నేను బలవంతం చేయదలచుకోలేదు. ఇలాగే బలవంతం చేసి విడాకులు దాకా తెచ్చుకున్నాడు నా మిత్రుడు.

ఓ లేడీ డాక్టర్ దగ్గరకెళ్ళాం.

డాక్టర్ దగ్గర ఇలాంటి కేసులు చాలా వున్నాయి.

మర్నాడు రిపోర్ట్ వచ్చింది.

మా ఆవిడ ఆనందానికి అంతు లేదు. గర్భస్రావం గొడవ లేనందుకు నేను ఆనందించాను.

* * *

2089, అక్టోబర్ 2.

మా ఆవిడ ప్రసవించింది.

విచిత్రం... మగ కవలలు.

నాకు ఆశ్చర్యం, ఆనందం. మా ఆవిడకు పట్టరాని కోపం. అంతులేని బాధ. విచారణలో తేలింది-అప్పుడు డాక్టర్ దగ్గర రెండు రిపోర్ట్‌లు తారుమారయినాయని.

కోర్ట్ కెళ్ళింది మా ఆవిడ.

వాదోపవాదాలు, సామాజిక పరిస్థితులు... పరిశీలించిన న్యాయమూర్తి డాక్టర్ నష్ట పరిహారం చెల్లించాలని తీర్పు ఇచ్చారు.

ఇలాంటి సమస్యలు ముందు ముందు రాకుండా సరైన చట్టాలను చేయాలని ప్రభుత్వాన్ని, ఇలాంటి విపత్కర పరిస్థితులు తలయెత్తకుండా సమాజాన్ని, సమస్యలను సరిగా అవగాహన చేసుకుని నడుచుకోవాలని ప్రజలను హెచ్చరించారు న్యాయమూర్తి.

ఇలాంటి కేసే 1988లో ఇద్దరు ఆడ కవలల కేసులో వచ్చినప్పుడు ఓ న్యాయమూర్తి ఇలాంటి తీర్పునే ఇస్తూ, ఇలాంటి హెచ్చరికే చేశారని చరిత్ర చెబుతోంది.

* * *

ఏది ఏమైనా అక్టోబర్ 2న పుట్టిన కవలల్లో ఒకరికి ఇన్‌శాట్ గాంధి అని, ఇంకొకరికి బోయింగ్ శాస్త్రి అని పేర్లు పెట్టాను. గాంధీ, శాస్త్రి గొప్ప నాయకులని, అదే రోజున పుట్టారని చరిత్రలో వుంది. ●

(గమనిక: శాస్త్రీయపరమైన లోపాలుంటే మన్నించగోరతాను.)

## కూల్ డ్రింక్ పార్లర్‌లో

ఆ కుర్రాడు ఐస్ ముక్కలు కొడుతున్నాడు
నేను అక్కడున్నంత సేపూ
అతను మాట్లాడలేదు.
మొహం ఎత్తలేదు.
ఐస్ ముక్కలు కొడుతున్నాడు.
ఐస్ ముక్కల్ని గ్లాసులో వేస్తున్నాడు
రబ్బరు సంచిలో ఐస్ వేసి కర్ర సుత్తి పుచ్చుకున్నాడు.
ఐస్ ముక్కలవుతున్న చప్పుడులో
సంచిలో మంచు ముక్కలు ముక్కలౌతున్న జలపాతపు సంగీతంలో
ఈ ధ్వని ప్రపంచం వెనక్కి తప్పుకుంటుంది.
వాడి స్వప్న ప్రపంచం లయబద్ధంగా నాట్యం చేస్తూ దగ్గరౌతుంది.
వాడు ఊహల్ని ఊపిరి విడిచి
భూమి మంచు సముద్రం లోంచి వెచ్చటి ప్రాణ వాయువుల్ని
విడిచినట్టు విడిచి
ఆకాశంలోకి కళ్ళు తిప్పుతూ లీనం అయిపోతాడు.
వాడి ఊహలన్నీ మబ్బులై దిగి
బల్ల మీది ఎంగిలి గ్లాసుల్నీ
పళ్ళ మీది ఈగల్ని దాటి
వాడి చేతి మీదా, చెంప మీదా నిలిచిన
నీటి ముక్కల చుట్టూ రూపు దిద్దుకుంటాయి.
వాడు అలా వున్నప్పుడు
అలా వుండిపోవాలనుకున్నప్పుడు
రెండు ఐస్ తునకలు కంట్లో పడి
కళ్ళలో ఐస్ మేఘాలు కురిసి
వాడి చెంపల మీదుగా
హిమవాహిని చారికల్ని గీసి కింద పడిపోతాయి
చీకటి పడేదాకా వాడి ప్రపంచం కేవలం ఐస్ ప్రపంచం.
రాత్రి రబ్బరు సంచీ తల కింద పెట్టుకుని
కలలో తల మీద ఐస్ టోపీని ఆకాశంలోకి విసిరేస్తాడు
వాడి కల కరగనంతసేపూ టోపీ కింద పడదు.
వాడి జీవితం కరిగిపోనంత మంచు వాడి భవిష్యత్తులో వుంది.
నేను పార్లర్ వొదిలేసి వచ్చినా
వాడు ఐస్ ముక్కలు వెయ్యడమే చూస్తున్నాను.
వాడ్ని పార్లర్‌లో హిమాలయంలా చూస్తున్నాను.

— వాసు

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) వారి బహుమతి పొందిన కార్టూను



# దేవాలయాల ప్రయోజనం

— శ్రీశ్రీశ్రీ జయేంద్ర సరస్వతీ స్వామి

ఇతర మతములకు చెందిన ప్రార్థనా మందిరములతో పోల్చునపుడు మన ఆలయముల విషయములో మరియొక సంగతి గమనించవలెను. వారి ప్రార్థనా మందిరములు అచ్చట సమావేశమగువారి సంఖ్యనుబట్టి నిర్మించుదురు. అచ్చట సమావేశమగువారి సంఖ్య తెల్పిసిన పిమ్మట వారందరికి సరిపోవునట్లు నిర్మింతురు. అందుచే అందరు ఒకే సమయములో సమావేశము కావచ్చును. కాని మన ఆలయములలో మూల విరాట్టు దగ్గరకు ఒకరి తరువాత ఒకరు వెళ్ళవలెను. ఎంత జన సమూహమున్నను, ఒక్కొక్కరే వెళ్ళి దర్శనము చేయుదుము. మన ఆలయములు పవిత్రతతో నిర్మించ బడినవి. ప్రతి ఆలయము వెనుక కొంతచరిత్ర ఉన్నది.

మన ఇండ్లలోచేయు పూజలు మన కొరకు, మన కుటుంబ క్షేమము కొరకు మాత్రమే. కాని ఆలయములందు అందరి క్షేమము కొరకు పూజలు జరుపబడును. కనుక ఆలయము నందలి పూజలు ఒకరి యిష్ట ప్రకారము జరుగుట కవకాశము లేదు. ఆలయములో మనసొంత పద్ధతులను ప్రవేశపెట్టుట కవకాశము లేదు. ఆలయములో విగ్రహ ప్రతిష్ఠ, పూజా విధానము మొదలైనవి మత గ్రంథముల ననుసరించియే జరుగగలవు. తరువాత పూజలు అందుల కొరకు నియమించబడిన అర్చకునిచేత చేయబడుతవి. ఈ పద్ధతులు గ్రామ దేవతల మొదలు శివుడు, విష్ణువు మొదలగు దేవతలకుకూడ వర్తించును.

ఆలయము దైవసాన్నిధ్యమునకు నిలయము గనుక మనభక్తిని తెలుపుకొనుటకు ఎన్నియో చేయుదుము. మనము అభిషేకమును పెద్దఎత్తులో చేయుదుము. విగ్రహమును ఆభరణములతో అలంకరింతుము. ఆలయ ప్రాంగణమును మరింత అందముగా చేయుటకు మండపము లందు శిల్పములు, చిత్రములు ఏర్పాటు చేయుదుము. పండుగ దినములందు దేవుని ఊరేగించుదుము.

భగవంతుడికి నైవేద్యము చేయుట, ఆలయములలో నుంచబడిన హుండీలలో డబ్బు వేయుట మొదలగునవన్నియు భగవంతుని పట్ల మనకుగల కృతజ్ఞతకు చిహ్నములు మాత్రమే. మనము గడ్డి పోచను గూడ సృష్టించలేము. అందువలన మనము ఏదైనను భగవంతునికి అర్పించితే అది మన తృప్తి కొరకే. భగవంతుడు అన్నీ మనకు ఇచ్చియున్నాడు. కనుక ఆయనకు సమర్పించకుండ మనము భుజించినట్లయితే అది కృతఘ్నతకు గుర్తు. మంచివన్నియు ఆయన కర్పించి తరువాత తీసుకొనవలెను. అందరు తమ ఇండ్లలో పూజలు, ఉపచారములు చేయలేక పోవచ్చును. అందుకే ఆలయములు నిర్మింపబడినవి.

# ఆలయాలలో మనుష్యుల నడవడి

— శ్రీశ్రీశ్రీ జయేంద్ర సరస్వతీ స్వామి

కొంతమందికి రోజూ ఆలయమునకు వెళ్ళవలెనా? అక్కరలేదా? యని సందేహము కలుగుచున్నది. రోజూ వెళ్లుట చాలా అవసరము. పూర్వకాలములో ప్రజలు ఆలయములలో పగలు, మధ్యాహ్నము, సాయంత్రము, రాత్రి, నివేదనా సమయములో మ్రోగించు గంటవినిపించిననేగాని ఇండ్లలో భోజనము చేసెడివారు కారు.

ఆలయములలో పూజలు మొదలైనవి సక్రమముగా జరుగునట్లు చూచుట, ఆలయములలో జరగవలసిన విధులు శ్రద్ధతో పరిశీలించు భారము మనపై నున్నది. ఆలయప్రాంగణమును శుభ్రముగా నుండునట్లు, ప్రతిరోజు దీపము వెలిగించునట్లు మనము చూడవలెను. విగ్రహమునకు ధరింపచేయు వస్త్రమును రోజూ ఉతుకునట్లు మనము చూడవలెను.

ఆలయమనగా దైవసన్నిధి కనుక ఆలయ ప్రాంగణములో నున్నంతవరకు మనము కొన్ని నిబంధనలు పాటించవలెను. ఉదాహరణకు భగవంతునికొరకు ఉద్దేశించినది మన ముపయోగించరాదు.

ఆలయ ప్రాంగణములో మలమూత్ర విసర్జనము చేయరాదు. ఆలయములో ముక్కు చీదుట, కిళ్ళీనమలుట పండ్లుగాని అన్నముగాని భుజించుట, నిద్రపోవుట, కాళ్లుచాచి కూర్చొనుట, జుట్టు దువ్వుట, వస్త్రములను తలమీదగాని, భుజములమీద ధరించుట, విగ్రహములనుగాని వాటిని పూజించు అర్చకులను గాని తాకుట మొదలైనవి ఎవరూ చేయరాదు.

గుంటూరు శ్రీ శంకర సేవా సమితి వారి ప్రచురితము "భారతీయ మార్గము" నుండి కృతజ్ఞతలతో.

తరువాయి 17వ పేజీలో

HAPPY HOUR AT



DELHI PALACE
INDIAN CUISINE

4-7 PM MON-FRI
WE GIVE YOU FREE
CHICKEN PAKORA, VEG SAMOSA, VEG PAKORA, BHAJIA, WHEN YOU TRY ANY ALCOHOLIC BEVERAGES...

SERVING SOUTH INDIAN & NORTH INDIAN CUISINE
"ONLY INDIAN RESTAURANT WITH A FULL BAR IN QUEENS"
37-33 74th Street, Jackson Heights, N.Y. 11372
(718) 507-0666
WE CATER PRIVATE PARTIES
All Major Credit Cards Accepted
OPEN SEVEN DAYS

# గి.రాం. మూర్తి



కళాప్రపూర్ణ
గిడుగు వేంకట రామమూర్తి పంతులు



కళాప్రపూర్ణ గిడుగు వేంకట సీతాపతి

"గిడుగుగాదిది పిల్లల పిడుగుగాని" అని ప్రస్తుతిస్తూ పెద్ద పెద్ద విమర్శకులంతా శంకరగిరి మాన్యాలట్టుకుని పాటిపోయే (విమర్శక) ప్రజ్ఞాశాలి అని గిడుగు వారిని గురించి శతావధాని కింకవీంద్ర ఘంటా పంచానమలు చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు అన్నారు. "పంతులుగారి విమర్శనానికి పంతులుగారి విమర్శయే సాటి. 'రామ రావణయో ర్యుద్ధం రామరావణయోరివ' అని కీర్తించారు భాషా విజ్ఞాని రామమూర్తి పంతులుగారు. ఈనాటి రచనా భాష, ఈనాటి వ్యవహారంనుంచే ఏర్పడాలి. శతాబ్దాలుగా కేవలం కావ్య భాషగా స్థిరపడిన గ్రాంధిక భాషను ఎంత సంస్కరించినా ఆధునిక రచనా వ్యాసంగానికి ఏమాత్రం పనికిరాదని తెగేసి చెప్పినవారు రామమూర్తి పంతులుగారు.

అడవులలో కొండలలో వన్యమృగాలతో కలిసి జీవించే సవరలను ఒక అనాగరిక జాతిని మానవ ప్రపంచంలో చేర్చడంకోసం, అడవులలో తిరిగి మన్యపు జ్వరం తెచ్చుకుని, దాని నివారణకై క్వినైను మాత్రలమ వాడి బధిరులై కూడా సవర భాషా నిఘంటువును వ్రాసి తమ పట్టు నెగ్గించుకున్నారు. నిష్కల్మషంగా ఫలాపేక్ష లేకుండా ఇటువంటి కార్యాన్ని సాధించిన మహాత్ములు ప్రపంచ చరిత్రలోనే అరుదు. రాజాదరణ, ధనబలం లేకపోయినా ఒంటి చేతిమీదుగా వ్యావహారిక భాషా మహోద్యమాన్ని నిర్వహించి ధన్యులయ్యారు. తెలుగు జాతి ఆ ప్రజ్ఞా భాస్కరునికి ఎంతో రుణపడి వున్నది. కళా ప్రపూర్ణులు గిడుగు రామమూర్తి, సీతాపతి గారల సంస్మరణోత్సవ సంఘం, హైదరాబాద్ వారు, వ్యవహారిక భాషావాది, సవర భాషా లిపి బ్రహ్మ, శాసన పరిశోధకుడు గిడుగు వేంకట రామమూర్తి, వారి పుత్రులు గిడుగు వేంకట సీతాపతి ఉభయుల కాంస్య విగ్రహాలను ఇటీవల అంతర్జాతీయ ఖ్యాతి గడించిన శ్రీకాకుళంలో మే 14వ తేదీన ప్రతిష్టించారు. సీతాపతిగారి విగ్రహాన్ని శ్రీకాకుళం మహిళా కళాశాల ఆవరణలోనూ రామమూర్తి పంతులుగారి విగ్రహాన్ని ప్రభుత్వ కళాశాల ఆవరణలోనూ నెలకొల్పారు. టాంక్ బండ్‌మీద, హైదరాబాద్‌లోనూ చోటు లేకపోయినా తెలుగు ప్రజల హృదయాలలో వారికి చోటున్నది.

గిడుగు రామమూర్తి పంతులుగారు వారి అవసాన దశలో వ్యావహారిక భాషోద్యమ విజయానికి వారసులుగా పత్రికలను ఎన్ను కున్నారు. ప్రతి పత్రికా కార్యాలయంలోనూ గిడుగువారి చిత్రం వుండి తీరాలి. తెలుగులో మరొక భాషా విప్లవం రావలసి వుంది. తెలుగు పత్రికలలోని భాష ఆంగ్ల మాతృకానుసరణంగా వుండి ఒక కృతకమైన తెలుగును సృష్టించింది. ఈ పీడను వదిలించుకుని మనం చక్కగా మాట్లాడుకునే తెలుగులో జాగ్రత్తగా వ్రాయాలి. అంటే నింద్యగ్రామ్యాన్ని (వక్సైటోళ్ళు, బీదోళ్ళు, కూలోళ్ళు) వ్రాయడం ప్రజల భాషలో వ్రాయడం క్రిందకు రాదు. రామమూర్తి పంతులుగారి ఆత్మ క్షోభించేలా దిక్కుమాలిన చచ్చు పుచ్చు భాష ప్రజల భాష పేరిట వ్రాయడం నేరం. సవర భాషాధ్యయనానికి పనికి వచ్చే పుస్తకాలను రచించినప్పుడు పంతులుగారు తమ కేమీ పారితోషికం అవసరంలేదని తిరస్కరించారట. ఆ సందర్భంలో (1911) సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్, తరువాత 1913లో రావుసాహెబ్ బిరుదు అప్పటి ప్రభుత్వం వారిచ్చారు. 1934లో వీరికి కైజర్-ఇ-హింద్ సువర్ణ పతకాన్ని బహుమతిగా ప్రసాదించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు 'కళా ప్రపూర్ణ' బిరుదాన్ని ఇచ్చి సత్కరించారు. పర్లాకిమిడి పట్టణాన్ని పరిసర భూములను ఒరిస్సాల్లో చేర్చిన రోజునే రామమూర్తి పంతులుగారు పర్లాకిమిడి వదలి రాజమండ్రి వచ్చేశారు. శ్రీశ్రీ 'మహాప్రస్థానం' వాడుక భాషలో సాగిన రచన. దానికి కారణం పూర్తిగా గిడుగువారేనని అన్నారు శ్రీశ్రీ. అభ్యుదయ కవిత్వం వ్యావహారిక భాషకు అఖండ విజయం సాధించింది. దానితో గిడుగువారి కల పండింది. భాషా విప్లవాన్ని చేపట్టవలసిన బాధ్యత నేటి పత్రికల వారిపై వున్నది! ... పురాణం సుబ్రహ్మణ్యశర్మ ... *

## టిట్ ఫార్ టాట్

అన్ని వూళ్ళల్లోని బస్సుల్లో వున్నట్టే వాల్తేరు సిటీ బస్సుల్లోనూ 'పొగ త్రాగరాదు' బోర్డుంటుంది. అయితే అన్ని నిబంధనల్లాగే అదీ ఎవరూ పాటించరు.

పైగా ఆ నియమోల్లంఘన కావాలనే చేసినట్టు, కొందరు కుఱ్ఱకారు బస్సెక్కగానే సిగరెట్ ముట్టిస్తారు.

ఇక యూనివర్సిటీ వుమెన్ స్టూడెంట్స్ వున్నప్పుడు, ఇక ఆ అల్లరి మరీ ఘోరంగా వుంటుంది.

కండక్టరు, పాసింజర్లూ ఎవరూ పట్టించుకోరు, మనకెందుకొచ్చిందిలే, గొడవ అన్నట్టు!

ఒకరోజు ఓ సిటీ బస్సులో ఓ అమ్మాయి ఇంగ్లీషు నవల చదువుతూ సిటీబస్సుల్లో కూర్చునివుంది. ఆమె ఎదురు సీటులో ఓ రంగేళీ స్టూడెంట్ కూర్చుని, ఎనిమిది అంగుళాల కింగ్ సైజ్ స్పెషల్ సిగరెట్ ముట్టించి, రింగుమని తిరిగే పొగ మేఘాలు ఆ అమ్మాయి మీదకు వదులుతూ, ఏమి ఎరగనట్టు కూని రాగాలు తీస్తున్నాడు.

పాపం ఆ ఇంగ్లీష్ నవల చదివే అమ్మాయికి ఆ వాసన పడక తలనొప్పి అనిపించినా, ఆ విషయం పైకి చెప్పలేక నోరు నొక్కుకుంది. చెప్పినా లాభం వుండదు.

ఈ బాధ ఆ రంగేళీ స్టూడెంట్ అర్ధంచేసుకుంటాడేమోనని, సిగరెట్ పారేస్తాడేమోనని ఆ అమ్మాయి చూసింది! కాని ప్రయోజనం లేకపోగా, చెయిన్‌స్మోకింగ్‌కి దిగాడు ఆ స్టూడెంట్! కాస్సేపటికి బస్సు నిండింది. బస్సు కదలబోతుండగా—

ఇంతలో పెద్ద చేపల తట్టతో ఒక అప్పలమ్మ ఎక్కింది. ఆమెను వెంటనే తన ప్రక్కన కూర్చోమని చోటిచ్చిన ఆ అమ్మాయి, "ఏదీ, మీరు అడ్డు చుట్టలెలా కాలుస్తారో చూడాలి ముట్టించు!" అంది.

'మాతల్లే... ఇంకా కోప్పడతావేమోనని ఆగాను' అన్నట్టు, ఆ అప్పలమ్మ విషయం తెలుసుకొని నాటు పొగాకు చుట్ట ముట్టించి, బొగ్గు యింజనులా పొగను, రంగేళీ రాజా ముఖాన ఊదసాగింది.

—ఎం.డి.సౌజన్య



అల్లే వృధాగా మాట్లాడుట, పెద్దగా నవ్వుట, ఆటలాడుట, విగ్రహమునకు బలిపీఠమునకు మధ్యగా వెళ్ళుట, మొదలైనవి చేయకూడదు. ఆలయములో ప్రదక్షిణము చేయునపుడు ఒకటో రెండోచేసి విరమించకూడదు. కనీసము మూడు ప్రదక్షిణములైనను చేయవలెను. దేవతామూర్తికి అభిషేకము, నైవేద్యము జరుగునపుడు ఎవరికీ దర్శనము లభింపదు. దేవతామూర్తి సరియైన స్థితిలో లేనపుడు ఎవరూ ఆలయములో ప్రవేశించి పూజించకూడదు. ముఖ ద్వారముగుండాతప్ప మిగిలిన ద్వారముల గుండా ఆలయములో ప్రవేశించగూడదు.

(16వపేజీ తరువాయి)

ఎవరుకూడా ఉట్టి చేతులతో ఊరకే కర్పూరహారతిని చూచుటకు వెళ్ళరాదు. తాను తీసుకొని వెళ్ళునది పూజారికి సమర్పించి, దర్శనంచేసుకొని పృష్టభాగము భగవంతునికి చూపకుండా తిరిగిరావలెను.

చేతులుజోడించి స్తోత్రములు పఠించుచూ, 3 మరియు 21 మార్లు మధ్య [illegible] ప్రదక్షిణములు చేయవలెను. ఈశ్వరునికి నమస్కరించునప్పుడు [illegible]లో చేయవలెను. దేవికి 4 సార్లు చేయవలెను.

ఈ నిబంధనలన్నియు మన క్షేమము కొరకు, ఆలయపవిత్రతను కాపాడుట కొరకు విధించబడినవి: పరంపరగా వచ్చుచున్న మన ఆలయమందలి పవిత్రతను రక్షించి పెంపుచేయుటకు ఈ నిబంధన లన్నింటిని పాటించుట మన అందరి బాధ్యత.

BECOME A
LIFE MEMBER
AND ENJOY ALL
BENEFITS

# తెలుగు కళాసమితి

ప్రత్యేక ఆహ్వానము

ప్రఖ్యాతి వహించిన తెలుగు రచయిత్రులు

**శ్రీమతి కే. రామలక్ష్మి ఆరుద్ర**

**శ్రీమతి డా. నందివాడ పుతలీ కృష్ణమూర్తి**

గారల గౌరవార్థము **నవంబరు 20, 1988, ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు**, మౌంటన్ లేక్స్ పబ్లిక్ లైబ్రరీ, మారిస్ అవెన్యూ & ఎల్మ్ రోడ్, మౌంటన్ లేక్స్, న్యూ జెర్సీలో జరుగు సభకు విచ్చేయుమని తె.క.స. ఆహ్వానిస్తున్నది. "నవీన కాలములో మన మంచి చెడ్డలు గురించి ప్రశ్నోత్తరాలు మొదలైనవి ఎన్నో.

invites you to spend an afternoon with

the renowned Telugu Writers

**SMT. K. RAMALAKSHMI ARUDRA**

**AND**

**SMT. DR. NANDIVADA PUTALI KRISHNAMURTHY**

on NOVEMBER 20, 1988, sunday at 2 P.M. at MOUNTAIN LAKES PUBLIC LIBRARY, MORRIS AVE. & ELM ROAD, MOUNTAIN LAKES, NEW JERSEY. An informal discussion on our life styles and questions and answers session etc. Your presence is greatly appreciated.

FOR INFORMATION PLEASE CALL: (201) 334-4586, (201) 335-7671, (201) 937-6991.

Directions: On 287 North in New Jersey take MountainLakes/Intervale Road Exit 39. Left on top of the ramp on to Intervale Road. Pass the light. After ½ mile before the stop sign right on Midvale Raod. Make a right on Morris Avenue. Right on Elm Road and find the Library. On 46 West take Intervale Rd/Cherry Hill Road Exit. Turn right onto Intervale Rd. After ½ mile turn left on Midvale Rd. Right on Morris Ave. Right on Elm Road and find the Library

**కే. రామలక్ష్మి ఆరుద్ర** గారు తెలుగు సాహిత్యలోకానికి గత 40 సంవత్సరములుగా రచయిత్రిగా, కవయిత్రిగా, వ్యాసరచయిత్రిగా, కథకురాలిగా, జర్నలిస్టుగా, ఆంధ్రపత్రికలో ప్రశ్నావళి నిర్వాహకురాలిగా, మహిళోద్యమానికి సహాయకులుగా, కార్యనిర్వాహకురాలిగా పరిచితులు. పెక్కు సాంఘిక సేవా కార్యక్రమములలో పాల్గొన్నారు. పెక్కు బహుమతులను పొందారు. ముఖ్యంగా మాదిరెడ్డి సులోచన బంగారు పతకం, సుశీలా నారాయణరెడ్డి బంగారు పతకం, చెన్నపురి ఆంధ్రమహాసభ బహుమతి, 1988లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ "Most Unique Writer" గౌరవం ముఖ్యమయినవి. వీరి భర్త శ్రీ ఆరుద్ర గారు. 1975లో "జీవనజ్యోతి" చిత్రానికి "BEST FILM STORY" అవార్డు కూడా పొందారు.

**డా. నందివాడ పుతలీ కృష్ణమూర్తి** గారు గత 40 సంవత్సరాలుగా పెక్కు పదవులు నిర్వహించారు. ఆంధ్రమహిళాసభ కాలేజీ ప్రిన్సిపాలుగా, విశాఖపట్టణం మహిళా కళాశాల ప్రిన్సిపాలుగా పలువురికి పరిచితులు. ఎన్నో సంఘసేవా కార్యక్రమములను నిర్వహించారు. పాల్గొన్నారు. "ఆంధ్రదేశంలో మహిళా వికాసం" గురించి పరిశోధన జరిపారు. కథలను, వ్యాసములను రచించారు.


**Message to Non-Resident INDIANS WORLDWIDE**

**YOU CAN EARN INTEREST ON NRI DEPOSITS IN INDIA**

**UPTO 17.92% PER ANNUM ON YOUR NON-RESIDENT RUPEE (NRE) DEPOSITS**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**UPTO 11.34% PER ANNUM ON FOREIGN CURRENCY NON-RESIDENT (FCNR) DEPOSITS**
(Yield for a 3-year deposit with reinvestment plan)

The deposits are:
- Repatriable.
- Free of income tax and wealth tax in India.
- Free of gift tax for gifts to close relatives.

There are various attractive schemes to suit individual needs.

For details and personalized service contact any of our nearest overseas branches or any of our 1701 branches in India.

Effective FCNR Rates From August 1, 1988 US$

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 1 Year | 9.50% | 9.73% |
| 2 Years | 9.75% | 10.49% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया (भारत सरकार का उपक्रम) **Bank of India** (Government of India Undertaking)

Call for Further Information
Our Toll-Free Number: **1-800-232-2828**
(Outside New York)

HEAD OFFICE: Express Towers, Nariman Point, Bombay 400021, India.

IN U.S.A. and WEST INDIES contact:

**NEW YORK BRANCH**
277 Park Avenue
New York, NY 10172
(212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
555 California Street
Suite #4444
San Francisco, CA 94104
(415) 956-6326

**WEST INDIES BRANCH**
P.O. Box 694
Grand Cayman
Cayman Islands
West Indies

# TELUGU FINE ARTS SOCIETY

## తెలుగు కళా సమితి

# DEEPAVALI దీపావళి రసావళి

AT CONACKAMACK MIDDLE SCHOOL, WITHERSPOON STREET, PISCATAWAY, NEW JERSEY 08854, U.S.A.

NOVEMBER 12, 1988 AT 4.00 P.M. SATURDAY.

శనివారం, నవంబరు, 12 1988, 4:00 P.M

4:00-6:55 P.M. Trade Fair & Dinner
7:00-9:30 P.M. Cultural Program

Come and enjoy an exciting evening of Trade Fair, dinner, dances and Play by adults.

For further information please call Mr. Ramakrishna Chalikonda at (201)937-6991

or

Ms. Madhavi Vemuri at (201)251-4983

NOTE: Cafeteria will be closed exactly at 7:00 P.M.

కార్యక్రమము

4:00 - 6:55 బజారు మరియు విందు
7:00 - 9:30 సాంస్కృతిక కార్యక్రమము

బజారు, విందు, నృత్యములు, నాటికతో కూడిన కార్యక్రమము ను చూసి ఆనందించండి.

DONATION - Adult Members - $6.00
Non-Members - $8.00
Family $20.00

Directions: On 287 North take South Randolphville Road - After ram make right - First light make left on New Brunswick Road - After 3/4 mile;becomes Hoes Lane - Fifth or sixth light at YMCA make right onto Park Avenue - First right on Witherspoon 1/8 mile school is on right.
On 287 South take Possumtown Road Exit - After Ramp right - First light left on Centennial Avenue - First light make a right onto Hoes Lane - Fifth or sixth right onto Park Avenue - First right onto Witherspoon Road - 1/8 mile school is on right.
Verrazano-Narrows to 278 W to 440 S to Outerbridge Crossing to 287 N. Lincoln or Holland Tunnels to NJTP to Exit 10 to 287 N. GSP S to exit 130 (Rt. 1 S to 287 N. GSP N. TO 287 N.

**************************************************************************************

Results of the DANCE COMPETITIONS conducted by TFAS on September 17, '88 in New York.
Participants: Priya Prabhakar, Hima Prabhakar, Pratibhasri Adipudi Vardhana, Bharati Ramayya Aarati Ramanand, Prarthana Rajaram, Komal Amin, Sindhu Srinivas, Janani Umakantan, Radhika Akkapeddi, Srirekha Dayanidhi, Haripriya Kasturi, Asha Narayana,Kavitha Shah, Komal Pandya, Sashikala Dayanidhi, Latha Ballem, Ninfa Gatha, Sharon Shah, Roshni Parikh, Kim Paymaster, Kavita Tanguturi, Niyati Sama, Sarita Gavani, Minal Bhatt, Amee Bhatt, Radhika Shroff, Dipti Patel, Michelle Patel, Bindi Patel.
Prize Winners: Bharata Natyam: 10-15 yrs. 1st: Janani Umakantan, Komal Amin; 2nd: Bharati Ramayya, Hima Prabhakar: Above 16: 1st: Asha Narayana, 2nd: Rekha Dayanidhi: Folk Dances: 1st: Sasikala Dayanidhi, 2nd: Pratibhasri Adipudi Vardhana. Special Awards: Kathak: Kavita Shah, Komal Pandya: Bharatnatyam: Radhika Akkapeddi. Nrityamanjari Group: Niyati Sama, Sarita Gavani, Minal Bhatt, Amee Bhatt, Radhika Shroff, Dipti Patel, Sonal Patel, Michelle Patel, Bindi Patel and to the group: Ninfa Gatha, Sharon Shah, Roshni Parikh, Kim Paymaster, and Kavita Tanguturi. JUDGES: Geetha Iyer, Prabha Raghunath, Savithri Ramanand Rao, Rachana Sarang. MC: Dr. M.D.N. Rao. TFAS thanks all the participants, judges and MC and also Mahesh Saladi, Venkaiah Dama, Mr & Mrs. Chimmiri Chenchuramaiah for their help: **SPECIAL THANKS TO BALA SARMA FOUNDATION FOR PROVIDING THE GIFTS AND THEIR CONTINUED ENCOURAGEMENT TO THE YOUTH ACTIVITIES OF SUCH KIND.** TFAS also thanks those who attended this function.

# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

Century 21®

REALTOR® MLS

**ANN CAIAZZO REALTY, INC.**
623 Georges Road
North Brunswick, New Jersey 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

o Buying a home
o Selling a home
o Commercial and Investment propert
o Relocation assistance

**MURALI B. MANIKONDA**
Sales Associate

*Each Office is Independently Owned and Operated*

# Krishna M. Vempaty

ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including Discrimination, Real Estate, Wills, Estates Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS (PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333

# LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

SPECIALIZING IN DIABETES

*** New Patients always Welcomed

*** Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

(201) 821-0873

Located at:
1950 Highway 27
North Brunswick, NJ

CALL FOR HOURS AND APPOINTMENT

WEEKEND AND EVENING HOURS AVAILABLE

తెలుగు కళా సమతి (న్యూజెర్సీ) 1988 ఉగాది మినీ కథల పోటీలో రు. 300 గెలుపొందిన కథ




ఎండాకాలం కావటాన పనివాళ్ల కోసం ఏర్పాటు చేసుకున్న మంచినీళ్ళు ఎన్ని తెచ్చుకున్నా సరిపోవడం లేదు. ఎన్ని నీళ్లు తాగినా దాహం తీరటం లేదు.

ఇటుకలు అందిస్తున్నారు కొందరు. ఇటుకలు అమరుస్తూ గోడలు కడుతున్నారు ఇంకొందరు. ఓ పక్కగా సిమెంటు, ఇసుక పారల్తో తిరగ కలుపుతున్నారు కొంత మంది. సిమెంటు బస్తాలు గదిలో నుండి జారవేస్తున్నారు. అందరి పని పరిశీలిస్తూ, పుర మాయిస్తూ వున్నాడు కామేశ్వరరావు.

సరిగ్గా, అప్పుడే జీపు వచ్చి ఆగింది. వినయంగా చేతులు జోడించాడు కామేశ్వరరావు జీపు దగ్గరగా వెళ్ళి. హుందాగా దిగిన ఇంజనీరు గారు చూపుడు వేలు అలా గాల్లో కదిలించారు కామేశ్వరరావు నమస్కారానికి బదులుగా.

"పదారండి" పార కలుపుతునే చెప్పాడు. "ఆ- పదహారు బొచ్చెలా... ఏమయ్యా కామేశ్వరరావ్... ఈ కొంపలన్నీ కనీసం ప్రారంభోత్సవం వరకైనా పదిలంగా వుండటానికేనా... ఒక్క బస్తా సిమెంటుకు పదహారు బొచ్చెల ఇసుకా! ఇలా అయితే నేను ఒక్క బిల్లు కూడా పాస్ చేయను. నీ ఇష్టం. మరీ అడ్డగోలుగా వుంది నీ వ్యవహారం" అంటూ కస్సుబుస్సుమన్నాడు ఇంజనీరు.

కామేశ్వరరావు మెత్తగా నవ్వేడు, మెల్లగా నవ్వేడు. ఓ రాజకీయపు నవ్వు విసిరేడు.

"అయ్యా మీరు చెప్పింది రైటే. వేకాదనడం లేదు. ఇప్పటి కాడ్నించి మీరు చెప్పిన లెక్క పెకారం, మీ ఎస్టిమేషన్ల ప్రకారం ఎన్ని బొచ్చెలు ఇసుక కలిపించమంటే అన్ని కలిపిస్తా. అందుకు మీరెంత మందిని

కాలనీలో ఇళ్ళు కట్టిస్తున్నాడు కాంట్రాక్టర్ కామేశ్వరరావు. పనివాళ్ళందరూ హడావిడిగా పనిలో మునిగితేలుతున్నారు. అందర్ని అజమాయిషి చేస్తూ పని పరికిస్తూ పచార్లు చేస్తున్నాడు కామేశ్వరరావు.

ఓ పని కుర్రాడ్ని పిలిచి రెండు కొబ్బరి బొండాలు తెమ్మని పంపాడు కామేశ్వరరావు.

గంభీరంగా పని దగ్గరకు నడిచాడు ఇంజనీరు. అనుసరించాడు కామేశ్వరరావు.

"ఏమయ్యా ఓ బస్తా సిమెంటుకు ఎన్ని బొచ్చెలు ఇసుక పోస్తున్నారు" పని వాళ్ళని అడిగాడు ఇంజనీరు.

నియమించినా నాకు అభ్యంతరం లేదు. మీరెప్పుడు వచ్చినా నేను మీరు చెప్పిన లెక్క ప్రకారం కలిపిస్తన్నానో లేదో కనుక్కోండి. కాకపోతే నా దొక్క చిన్న మనవి" మళ్ళీ ఇకిలించాడు కామేశ్వరావు. "ఏమిటది" విసుగ్గా, విసురుగా అడిగాడు ఇంజినీరు.

"మీరు చెప్పిన ఎనిమిది బొచ్చెల మీద ఒకే ఒక్క బొచ్చె పాపం మా వార్డు కౌన్సిలర్ గారికి, ఒకే ఒక్క బొచ్చె మన సూపర్వైజరు గారికి, ఒక్కటంటే ఒక్క బొచ్చే జూనియర్ ఇంజినీరు గారికి, ఒక్క బొచ్చె పెద్ద ఇంజినీరు అయ్యగారికి, ఒక్క బొచ్చె కమిషనర్ గారికి, మరి... ఉదయం నుంచి సాయంత్రం వరకు మీ తరపున ఇక్కడ పడుండే యన్నెమ్మార్ కుర్రోళ్లిద్దరికీ కలిపి ఒక బొచ్చె, ఇక చెప్పాల్సిందేముంది సారూ, ఇంతగా కష్టపడుతున్న తమరిగోరికీ ఒకే ఒక్క బొచ్చే, ఇంత మందికీ తలా ఒక బొచ్చే ఇచ్చినందుగ్గానూ నా కోసం నేను అడుగుతున్నది ఒకే ఒక బొచ్చేసారు."

"ఇప్పుడు లెక్క చూసుకొని ఎన్ని బొచ్చెలు కలపమంటారో సెప్తే ఇక నుంచి మీరు సెప్పినట్టే, అన్ని బొచ్చెలు కలిపిత్తాను" అంటూ ఇంజినీరు కళ్ళల్లోకి చూశాడు కాంట్రాక్టర్ కామేశ్వరావ్.

ఎట్లాగోట్లా చేయ్" అంటూనే అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు ఇంజినీరు.

ERA
(EQUAL RIGHTS AMENDMENT)

ఎవరి సొత్తో మరి
ఈ
ఈక్వల్ రైట్స్?
మేమిస్తాం
తీసుకోండి
అంటారు!!!

— ఇందిర
SUFFERN, NY.



తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) వారి బహుమతి పొందిన కార్టూను

# ఒకే అవసరం



ఆరుపల్లి గోవిందరాజులు

ఆ దినం ఆఫీసు నుండి ఇల్లు చేరేసరికి ట్యూషన్‌లో ఉండవలసిన పిల్లలు వినోదంగా క్యేరమ్స్ ఆడుకుంటున్నారు. రోజూ తోటలో మొక్కలకు నీళ్ళు పోయవలసిన గంగయ్యకి బదులు పెద్దమ్మాయి నీళ్ళు పోస్తుంది. వంట గదిలో వంట చేయవలసిన నీలాలుకి బదులు శ్రీమతి చిరుబురులాడుతూ అదో తరహా వంట పాముల మ్యూజిక్‌తో వంట చేస్తుంది. అంతా అగమ్యగోచరంగా తోచి "వీళ్ళంతా స్ట్రయిక్ గాని డిక్లేర్ చేస్తారేమిటి"- అన్నాను. శ్రీమతి అదోలా చూస్తూ చీర నడుంకి బిగించి "యూనియన్ మనుష్యులకి పాకీవాడు రాక పోయినా. పాలవాడు తగలడకపోయి నా ముందు వచ్చే మాటలు ఇవే గదా" విసుక్కుంటూ అన్నది.

"సారీ మేడమ్! (ఆ పరిస్థితులలో అలా అనాలిమరి! ఎందుకంటే చేతిలో కాయగూరలు తరిగే కత్తిపీట ఉన్నది గనుక!) వీళ్ళంతా కనబడకపోతే అడిగానంతే!" తిరిగి వినయంగా అన్నాను.

'టీ'- అందిస్తూ "ఇదుగోండి. మీకేచెబుతున్నాను. ఈ పనివాళ్ళతో నే వేగలేక ఛస్తున్నాను. ఒకరోజు ఒకరి కూతురికి బాగులేదని; మరొకరోజు అయ్యకి కడుపు నొప్పి వస్తే ఆసుపత్రికి వెళ్ళాలని మరొకరు మరొకరోజు చుట్టాలొచ్చారని పెళ్ళని పేరంటం అని చావులని పుట్టుక అని చెప్పా చెయ్యకుండా ఉండిపోతుంటారు. ఇక్కడ ఈ నరకం నేనూ నా పిల్లలు అనుభవించవలసి వస్తుంది. మహారాజులా మీకు భోజనం టైంకి ప్లేటులు ముందుకువస్తే చాలు!" అని చిరచిరలాడింది.

ఆఫీసు పనితో బుర్ర వేడెక్కిపోయి ఇల్లు చేరిన నాకు "ఏవిటీ మతి!- రాత్రికి ఆలోచిద్దాం" అంటుండగానే హడావిడిగా సైకిల్ దిగిన పైడిరాజు పాల చెంబు అందిస్తూ "అయ్యగోరూ ఓ ఐదు రూపాయలు అర్జెంటుగా ఇప్పించండి. మా కుర్రపోడికి కడుపునొప్పి మందు కొనాలి!" అడిగాడు.

"లేవురా!"- వున్న ప్రతీవాడూ అనవలసినమాటే అన్నాను.

"కుర్రగుంటడు వచ్చిపోతాడు దొరా!" పొగిడాడు. ఐదు కాగితం అందించగానే పాలచెంబు వున్నదన్న ధ్యాస కూడా లేకుండా తుర్రుమన్నాడు.

సాయిబాబా మందిరంలో భజన మైకు ద్వారా వినబడుతోంది. ఆచార్యులగారు గుర్తుకు వచ్చి శ్రీమతితో "ఆచార్యులుగారు వస్తానని అన్నారు వచ్చారా?"- అడిగాను.

"రాలేదు. గీతోపదేశం ఎవరికో చదివి వినిపిస్తున్నారట. ఇప్పటిలో ఆయనకి తీరిక ఉండదు"- అన్నది.

'ఛఛ! ఆయన వచ్చినా కొత్త కాలక్షేపం జరిగేది!' ఫోను డైల్ చేసి మూర్తి గారిని రమ్మన్నాను. ఏదో అర్జెంటు పని మీద వెళ్ళారని, రాత్రి తొమ్మిదింటి వరకూ ఇంటికే రానని ఆయన భార్య చెప్పింది. చిరాకు వేసింది. బాగా ఆలోచించాను. చాలా దినాలకు రిలీఫ్ దొరికింది. సినిమా చూసి చాలా దినాలయ్యింది. పేపరుతీసి చూశాను. మిలాపీలో ఇంగ్లీష్‌పిక్చర్. పిక్చర్ టైటిల్ ఆకర్షించలేదు. ముచ్చటగా వ్రాసిన పదాలు చూసితీరాలన్నంత కోరికని కలిగించాయి.

శ్రీమతితో అన్నాను. "త్వరగా బట్టలు మార్చుకో. మిలాపీలో బ్రహ్మాండమైన ఇంగ్లీషుపిక్చరు రిలీజయ్యింది ఈ దినమే" అంటూ పేపరులో స్లైయిడుని చూపించాను.

"ఇంగ్లీషు పిక్చరా? ఛఛ! పాడు సినిమా బొత్తిగా గుడ్డలు వుండవు. అయినా వయసొచ్చిన పిల్లలని ఇంట్లో పెట్టుకుని ఏమిటీ వెధవ వేషాలు" కస్సుమన్నది.

"లాభం లేదు మేడమ్!....ఇంకా పది నిముషాలే ఉంది. ప్రొప్రయిటర్‌కి ఫోను చేసి టిక్కెట్లు రిజర్వ్ చేయించేశాను." బలవంతంగా బట్టలు మార్పించాను.

హాలు చేరేసరికి లైట్లు ఆరిపోయి న్యూస్ చూపిస్తున్నారు. శ్రీమతి లోలోన చిర్రుబుర్రులాడుతున్నా సమర్థిస్తూ కూర్చోబెట్టి కూర్చున్నాను బాల్కనీలో.

పద్ధతి ప్రకారం న్యూస్ వెంటనే చక్ చక్ మంటూ ట్యూబ్ లైట్లు వెలిగాయి. క్రిందికి వొంగి ఎదురుగా చూశాను. అంతే కళ్ళు వచ్చుగా అంటుకున్నట్లు అయ్యాయి. పిల్లలకి పాఠాలు చెప్పవలసిన ప్రయివేట్ టీచర్, గీతోపదేశం చేయిస్తున్న ఆచార్యులుగారు. మొక్కలకి నీళ్ళు పోయవలసిన గంగయ్య. వంటమనిషి నీలాలు, కుర్రకుంకకి కడుపు నొప్పి మందుకని ఐదు రూపాయలు పుచ్చుకొని వెళ్ళిన పాలవాడు శనక్కాయలు తింటూ ముసిముసిగా నవ్వుకొని ఏవేవో చెప్పుకుంటున్నారు.

గుడ్- అందరికీ ఒకే అవసరం వొచ్చిందనుకున్నాను. ●


## INDIA BAZAAR

FOR FINEST INDIAN GROCERIES & LATEST TELUGU VIDEO MOVIES

VISIT US AT

**INDIA BAZAAR**

42-65 Main St., Flushing, N.Y. 11355
**(718) 358-5252**
OPEN 7 days 10:00 AM to 7:30 PM

**NEW JERSEY**
170 South Main St., Metuchen, N.J. 08840
**(201) 549-8444**
Tue-Fri 2:30 PM-7:30 PM
Sat-Sun 11:00 AM-7:30 PM (Monday closed)

204 Hudson St., Hoboken, N.J. 07030
**(201) 653-8116**
Mon-Fri 4:00 PM-8:30 PM
Sat-Sun 10:00 AM-7:30 PM

**GANESH GROCERIES**

72-26 37th Ave., Jackson Heights, N.Y. 11372
**(718) 458-7100**
OPEN 10:00 AM to 7:30 PM, closed Tuesday

42-75 Main Street, Flushing, N.Y. 11355
**(718) 961-9311**
OPEN 10:00 AM to 7:30 PM, closed Monday

***COME TO OUR STORES WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS***

**Mail orders shipped everyday by UPS/cod**

## GANESH GROCERIES

# మినీకథ




రామం. సూర్యం హాలు చేరేసరికి క్యూ హనుమంతుడి తోకలా గేటు బైటికి వచ్చేసింది. నిరుత్సాహంతో స్కూటరును ఇంటిదారి పటిద్దామని అనుకునేంతలో సూర్యంకి క్యూలో వాళ్ళ కాలేజీబ్యూటీ సరళ కనిపించే సరికి మెదడులో మెరుపులాంటి ఆలోచనవచ్చి రామంను స్కూటరు మీద రూంకి వెళ్ళిపోమన్నాడు! తను సరళతో హాయిగా సినిమా చూసి రాత్రికి రూంకి వస్తాననగానే సహజంగా నెమ్మదైన స్వభావం గల రామం విషయం అర్థంగాక తెల్లమొహం వేశాడు

సూర్యం సరళను చూసి చిన్న నవ్వు పారేశాడు. అతని చొరవకి సరళ కంగారు పడింది.

"హలో! మీరొక్కరేనా లేక ఇంకా ఎవరైనా వచ్చేరా."

"అబ్బే! నేను ..." సరళ వాక్యం పూర్తి కాకుండానే సూర్యం– "రక్షించేరు- నాకు కూడా ఓ టిక్కెట్టు తియ్యండి" అంటూ సరళ చేతిలో పది కాగితం పెట్టి ఆమె చెపుతున్నది వినకుండా బైటికి నడిచాడు సిగరెట్టు కాల్చుకోడానికి.

సరళ నోటికి రుమాలు అడ్డుపెట్టుకొని కిసుక్కున నవ్వింది పది నిమిషాల్లో సరళ దూరంగా నించున్న సూర్యం చేతిలో ఒక టిక్కెట్టు పెట్టి గబగబ నడుచుకుంటూ గేటుదాటి లోపలికి వెళ్ళిపోయింది.

హాల్లో స్లయిడ్సు వేస్తున్నారు. సూర్యం లోపలికి వెళ్ళి ఎ 12 నంబర్ కుర్చీలో కూర్చొని గేటు వైపు చూస్తున్నాడు సరళ కోసం. బెల్లింగ్ అవుతున్నా సరళ రాక పోవడంతో సూర్యంలో కంగారు పుట్టింది. ఇంతలో ఒక అరవై ఏళ్ళ వృద్ధుడు చీకటిలో తడుముకుంటూ లైటుబాయ్ చూపించిన ఎ. 13 నెంబరు కుర్చీలో కూచున్నారు.

"సార్! ఈ సీటు మీదేనా" సూర్యం ప్రశ్నించాడు ముసలాయన్ని

"నేను క్యూలో గంటలకొద్దీ నుంచోలేనని మా మనవరాలు నాకు టిక్కెట్టు తీసిపెట్టింది" అంటూ సంగతి వివరించేరు సరళ తాత గారు.

సూర్యం గుండె గుభేలుమంది. ఎ. సి. హాల్లో కూడా చెమటపట్టింది సూర్యానికి అసలు విషయం అర్థమయేసరికి.

ఆ షాక్ నుంచి తేరుకోడానికి సూర్యం హాలు బైటికి నడిచేడు. ముసలాయన తన వేపే తెల్లబోయి చూస్తూంటే. ●

## మరువకూడని నిజాలు

చీకట్లో కన్నీళ్లు కనబడవు
విశ్శబ్దంలోనూ నీ వెక్కిళ్ళు వినిపించవు
చూసే కళ్ళు లేకపోతే
వినే చెవులు లేవు గనక.

రాత్రంతా కన్నీళ్ల వరద గోదారులయినా
పట్టించుకొనే హృదయం లేదు
నీ ఏకాంతం నీ పరదేశితనం
నిన్ను విడిచిపోవు

వెలుతురు వరదలో చీకటి తరగని
ప్రపంచ గీతంలో పలకని విపంచివి
గిల్లివేసిన మల్లెపూ తొడిమివి
అనాకర్షణీయమైన ఆరో వ్రేలు లాంటిదానివి
అక్కర్లేనిదానివి
నీ ఏకాంతం నీ పరదేశితనం
ఎప్పటికీ ఎప్పటికీ
నిన్ను విడిచిపోవు

— 'శారద'




INVESTMENT MANAGEMENT

STOCKS, BONDS & OPTIONS

**DISCOUNT BROKER**



*Gives*

**FULL-SERVICE**

1. Investment Information
2. Savings on Commissions
3. Retirement Accounts: IRAs & KEOGHs

**Vaikunta Murty Gulivindala**

**WILLIAM M. CADDEN & CO.**

100 WALL STREET, 21st Floor, New York, New York 10005

**800-221-2889 MURTY 212-747-5018**

MEMBER, NASD / SIPC

**WITH BEST COMPLIMENTS FROM**

*DR.PRASAD R.GUDAVALLI*

*AND*

GOOD CARE NURSING

AGENCY

SUITE 1412,1 Hanson Pl
BROOKLYN,N.Y.11243

(718) 622-4300

LAKSHMI PALACE
**********************************

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

★ SAREES
★ GROCERIES
★ COSTUME JEWELREY &
SEMI-PRECIOUS STONES
★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU,
TAMIL,MALAYALAM, KANNADA, PUNJABI,
GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS
STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564

CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS,NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE
VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

**తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) 1988 ఉగాది మినీ కథల పోటీలో రు.150 లు గెలుపొందిన కథ**



# రెండు లోకాల పిట్ట

మధు ఎస్.వి

హాలంతా చీకటిగా నిశ్శబ్దంగా వుంది. అందరితో పాటు చిట్టిబాబు, చిట్టిబాబు భార్య రూప సినిమాలో లీనమైపోయారు. ఇంతలో రూప ఒడిలోని సంవత్సరం వయసుగల పాప ఏడవడం మొదలుపెట్టింది. ఏడుస్తున్న పాపకి పాలు పట్టబోయింది రూప. పాప తాగలేదు, అలాగే ఏడవసాగింది.

ముందు వరసలోని కొందరు ఒక్క క్షణం మెడలు తిప్పి మరల అటు తిరిగి సినిమా చూడసాగారు. చిట్టిబాబు తన కూలింగ్ గ్లాస్ పెట్టుకొనే కేస్ పాప చేతికిచ్చాడు. పాప ఏడుపు మాని దానితో ఆడుకోసాగింది. ఓ పది నిమిషాల తరువాత రూప కిందకి వంగి ఏదో వెదకడం చూసి "ఏంటి వెదుకుతున్నావ్" అని అడిగాడు.

"మీ అద్దాల కేస్ పాప కిందపడేసినట్టు వుంది" అంది రూప.

"దొరికిందా."

"లేదండి. సీటు కింద లేదు" అంది రూప వెతుకుతూనే.

"ఎటువైపు పడేసిందో గమనించావా" అడిగాడు చిట్టిబాబు.

"లేదు. పర్లేండి ఇంటర్వెల్‌లో లైట్ వేసినప్పుడు చూద్దాం"

"నీ కసలు బుద్ధిలేదే. ఎటు పడేసిందో గమనించవద్దా" అన్నాడు కోపంగా.

"బాగుందండీ. అది పడేస్తుందని నేను కలగన్నానా" అంది విసుగ్గా.

"నీకు సినిమా వుంటే చాలు. ఇంకేం పట్టదు, దున్నపోతా."

"ఏంటా మాటలు ఎవరన్నా వింటారని లేకుండా."

"ఏం వింటే! పౌరుషానికి ఏం తక్కువ లేదు దరిద్రపుదానికి" చిట్టిబాబు కోపంగా.

"ఎందుకంత రాద్ధాంతం చేస్తారు - వుత్త కేసేగా, అద్దాలైతే కాదుగా" అంది రూప.

"కేస్ గురించి కాదు, జాగ్రత్త గురించి. నీ ఒడిలోంచి పాప జారిపోయినా పట్టించుకోవు. సినిమా మీదంత మోజు తమరికి!" ఇంటర్వెల్‌లో డిమ్‌లైట్ల కారణంగా మసక వెలుతురులో పక్కసీట్ల కింద, ముందు, వెనక వరస సీట్ల కింద వెదికారు, దొరకలేదు.

"అది ఎవడి కాలికింద పడి విరిగిపోయిందో, జనాలు నడిచేప్పుడు కాళ్ళకి తగిలి ఏ మూలకి పడ్డదో లేదా ఎవడైనా జేబులో పెట్టుకున్నాడో" అంటూ సినిమా అయినదాకా రుసరుసలాడుతూ వున్నాడు చిట్టిబాబు.

ముచ్చటపడి ఖలవంతాన మొగుడ్ని సినిమాకు తెచ్చినందుకు బాగానే శాస్తి జరిగిందనుకుంటూ సినిమా చూడసాగింది రూప. సినిమా అయ్యాక లైట్లు వెలిగాక పాప కోసం పాల సీసా - ఎక్స్‌ట్రా డ్రాయర్లు పెట్టుకొని వచ్చిన బాగ్‌లో సురక్షితంగా కేస్ కనబడింది.

* * *

సినిమా అయ్యాక స్కూటర్ మీద ఇంటికి బయలుదేరారు. దారిలో చిట్టిబాబు స్కూటర్ ముందున్న మోటారు సైకిల్ వాడు సడన్‌గా ఎడమవైపు తిరిగాడు. ఇండికేట్ చెయ్యకుండా అలా తిప్పేసరికి, అది వూహించని చిట్టిబాబు సడన్ బ్రేక్ వేయడం, బ్యాలన్స్ తప్పి స్కూటర్ రోడ్డు దిగి అక్కడ ఒక రాయికి గుద్దుకొని పడిపోవడం వెనువెంటనే జరిగిపోయాయి. నలుగురు చేరి వీరికి సహాయం చేసి బండిని నిలబెట్టారు. ఇద్దరికీ పెద్దగా దెబ్బలు తగల్లేదు. స్కూటర్ ముందు భాగం సొట్టలు పడింది. అదృష్టవశాత్తు రోడ్డు పక్కగా ఇల్లు కడుతూ వుండడంవలన, అక్కడ ఇసుక వున్నందువల్ల ఆ ఇసుకలో ఎగిరిపడిన పాపకి దెబ్బలు తగల్లేదు.

"ఏంటండీ ఇలా పడేశారు. కాస్త చూసుకొని నడపొద్దటండీ. పాపకి దెబ్బలు తగల్లేదు కాబట్టి సరిపోయింది. బండి చూడండి ఎలా అయిపోయిందో" అంది రూప చిట్టిబాబుతో.

"పర్లే నోర్మూయ్యి. వీళ్ళందరూ నీ మాటలు విని నేను కావాలని పడేశానని అనుకోగలరు. వాడు అలా తిరుగుతాడని, నేను పడిపోతానని కలగన్నానా. లేదా ఇలా పడేసి స్కూటర్ పాడుచేసుకోవడం నాకిష్టమా! అనుకోకుండా జరిగినదానికి నన్నంటావేం" అంటూ ఎగిరిపడసాగాడు చిట్టిబాబు.

*

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) వారి బహుమతి పొందిన కార్టూను



## రెండు గమకాల స్పందనలో

1. నేను స్వచ్ఛత వెనుకనున్న స్వచ్ఛతను
చూడగలను
ఈ భూమ్యాకాశాలను నా స్వచ్ఛతలో
పొర దోలుతాను
ఆకాశంను కూడా నా స్వచ్ఛత తోనే
తెల్లదనంలో కౌగలించుకుంటాను
నా స్వచ్ఛత కన్నా నాకు మించింది
ఏమీ లేదని స్పష్టిస్తాను
అందులోనే మిమ్మలను పునీతులను చేస్తాను.

2. దిండు గలీబులో
జ్ఞాపకాల క్షితులను కుడివైపున ....
ఏకాంతాన్ని ఎడమవైపున .....
భద్రపరచి బేరీజు వేసుకున్నప్పుడు
ప్రత్యక్షతల పాదముద్రికలు
స్వచ్ఛందంగా నా హృదయంలో
చోటు చేసుకున్నాయి.
దక్షిణ నాయకుడనై తమస్సులో
నాగానం
వినిపిస్తాను.

.... టి. శ్రీరంగస్వామి
వరంగల్లు .. ఆం.ప్ర


**R.K. VIDEO DUB** — PAL • NTSC • SECAM

**PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:**

**DIGITAL SYSTEM**

**PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")**




ASK FOR BELANI

**R.K. VIDEO DUB, INC.**

60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377

(718) 639-2881 • (1-800) 851-8514

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.

ASK FOR LILU **SAM AND RAJ (718) 803-1013**

**WE DO VIDEO COVERAGE OF WEDDINGS**
**$35 — ½ Hour (min. 3 Hrs.)**

***SPECIAL OFFER***

**GET $5 OFF**

**Regular Price of $39.95 per tape up to 3 hours WITH THIS COUPON**

(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)

**EXTRA COPY $15 ONLY**


శ్రీ టి. రంగస్వామి గారు వరంగల్లు వాస్తవ్యులు. ఇంతవరకు మధుర, శిఖరం, మానస పంజరరే - కవితా సంపుటాలు, విపంచి వ్యాస సంపుటం, వరంగల్లు జిల్లా రచయితల వాఙ్మయ జీవిత సూచికలు, పరిశోధనా గ్రంథం, సంపాదకత్వం వహించిన మూడు గ్రంథాలు మొదలగునవి. దయతో ఆయన పంపిన ఈ కవితలకు కృతజ్ఞతలు ...... కి.ర.


# OUR COMPLIMENTS

# TO

# B & A SECURITIES CORPORATION

**...For a job well done...**

We appreciate their acumen in Private Placement Real Estate investments and maintaining highest standards of professionalism.

**B & A Securities Corporation**
**477 E. Butterfield Road, Suite 401**
**Lombard, Illinois 60148**

**Chinna B. Boddipalli, President**

**In Illinois: 312-964-2255**
**Toll Free: 800-323-6368**

Balcor
An American Express Company
AMERICAN EXPRESS

# ప్రతిఫలం

— ఎస్. ఎ. రవూఫ్

రాత్రి పదవుతుందేమో! బస్సు రావులపాలెం బస్ స్టేషన్‌కి చేరింది. బస్సు బైల్దేరుతుందనగా టిక్కెట్లిస్తున్న కండక్టరు చేతులు కిటికీ బైట పెట్టిన వాళ్ళని ఉద్దేశించి — "బాబూ! చేతులు లోపలికు తీసుకోండి. లారీల వాళ్ళు ఎత్తుకు పోతారు" అని జోకాడు.

నా ప్రక్కవున్న ప్రయాణీకుడు పాతికా ముప్ఫై మధ్య వుంటుందతని వయసు — ఆ జోక్‌ని రిపీట్ చేసి, నా వేపు చూసి — "విన్నారా మాస్టారు?" అన్నాడు. నేను ఇబ్బందిగా నవ్వి బిగ్గరగా ఏవో మాటలు విన్పిస్తే ఆ వేపు చూశాను. భుజాన కండువా, నిక్కర్ వేసుకున్న వ్యాపారస్తుళ్ళా కనిపిస్తున్న మధ్య వయస్కుడితో కండక్టర్ — "ముందు మీ గొడవేమిటో తేల్చుకో! బస్సు దిగు" అంటున్నాడు.

ఆ మధ్య వయస్కుడు బస్సు దిగాడు. జట్టు కూలీలు ముగ్గురు ముసురుకున్నారతన్ని. అందులో నల్లగా మొరటుగా కన్పిస్తున్న మీసాల వాడు — "మా కూలీ రెండ్రూపాయలిప్పించండి" అన్నాడు.

మధ్య వయస్కుడు అతనితో —

"సామాను బస్సెక్కించే ముందే ఇచ్చాగా?" అన్నాడు.

"ఎవరికిచ్చావు?"

"నాకిచ్చావా?"

"నాకెప్పుడిచ్చావు?"

రెట్టించారు జట్టు కూలీలు.

గొంతుని సాగదీసి కీచుగా అరుస్తూ—

"మీలో ఎవడికో ఇచ్చానయ్యా" అన్నాడతను.

ఆ వివాదం బూతులలోకి దిగింది.

"ఎవడమ్మ మొగుడి కిచ్చావు?" అన్నాడు నల్లగా వున్న మీసాలవాడు.

దానికి ఆ పెద్ద మనిషి — "నేను పైసా ఇవ్వను. డబ్బులిచ్చేశాను. మీ ముగ్గురు కాకపోతే ఇంకెవడు తీసుకున్నాడో?" అంటూ విసురుగా బస్సెక్కేశాడు.

అతని వాలకం చూస్తే కూలీలకు ఎగనామం పెట్టినట్టనిపించింది.

కండక్టర్ రైట్ చెప్పాడు. బస్సు కదిలింది. కండక్టర్ "టిక్కెట్స్! టిక్కెట్స్!!" అంటూ తన సీట్లోంచి లేచి ప్రయాణీకుల్లోకి చొరబడ్డాడు. కాకినాడలో బైల్దేరినప్పుడే రద్దీగా వున్న గుంటూరు బస్సు రావులపాలెంలో మరింత రష్‌గా తయారైంది. బస్సింకా ఊరి పొలిమేర దాటలేదు, వున్నట్టుండి — "వీడెవడో చంపేశాండ్రా బాబూ!" అంటూ ఓ అరుపు వినిపించింది. జనమంతా రియాక్టై అటు చూశారు. ఇంత క్రితం జట్టు కూలీల్తో ఘర్షణ పడ్డ పెద్ద మనిషి చెంప పట్టుకొని — "ఈ పిచ్చి వెధవ నా చెంప పగలగొట్టాడు" అంటున్నాడు.

'పిచ్చి వెధవ' అనబడుతున్న వ్యక్తి ఇకిలిస్తున్నాడు. చొక్కా చింపేసుకుని జుత్తు పీక్కొంటున్నాడు.

ఈ పిచ్చాడు బస్సెలా ఎక్కాడు అన్న ప్రశ్న తలెత్తింది. కండక్టర్ అతనితో — "ఎక్కడి కెళ్ళాలి నువ్వు?" అన్నాడు. 'అతను' సమాధానం ఇవ్వలేదు. బస్సులో అతనికి సంబంధించిన వాళ్ళెవరూ లేరు. పైగా టిక్కెట్టు తీసుకోలేదని తేలింది. బస్సాపి అతన్ని దింపేశాడు.

కండక్టర్ తన సీట్లో కూచున్నాడు. ఇంతలోనే "బాబూ! నా సంచి కొట్టేశారెవరో? రెండు వేల రూపాయిలుండాలి" అంటూ ఒక గొంతు గగ్గోలు పెడుతోంది. అ పరిచితమైన ఆరున్నొక్క రాగం జట్టు కూలీల్తో గొడవ పడ్డ ఆసామిదే!

మాయమైన అతని సంచి దొరకలేదు. ప్రతి వాళ్ళకో విషయం బోధపడింది — అంతకు ముందు బస్సు దిగిన 'పిచ్చాడు' కేవలం నటించాడని, ఈ 'పెద్ద మనిషి' సంచితో చక్కా దిగిపోయాడని.

చెంప పగలగొట్టి రెండు వేలు కాజేశాడంటే వాడు సామాన్యుడా?

ఆ 'పెద్ద మనిషి' కన్నీళ్ళ పర్యంతమై గోల పెడుతున్నాడు. నా కళ్ళ ముందు జట్టు కూలీలు మెదిలారు. ఇతను పెద్ద గొంతు వేసుకొని కూలీల నోరు కట్టేస్తే, వాడెవడో చేయి చేసుకొని మరీ ఇతన్ని నిలువునా దోచేశాడు మరి! ●

# పేరసైటులు

వారణాసి రామబ్రహ్మం

నేను హైదరాబాద్‌లో ఉంటున్నాను. మా నగర్‌లో మోడైన ఒక చెట్టు. దాని క్రింద చినిగిన బట్టలతో అడుక్కొని అనాథ జీవితం గడుపుతున్న ఒక ముసలమ్మ నివసిస్తూ ఉంటుంది. ఒక పూట తినడం ఒక పూట పస్తు. ఇలా గడుపుతూ బతుకుతూ ఉంటుంది.

ఒకరోజు నేను అటువైపుగా వెళుతుంటే ఒకాయన ముసలమ్మతో ఊగిపోతూ మాట్లాడడం కనిపించింది. అతని సంభాషణం రాగయుక్తంగా, ఒక కవితలా ఇలా వినిపించింది.

"నా వేదన, నా శోధన, నా మేధ, నా వ్యధ
నా కవిత్వం, అంతా నీకే అంకితం
నువ్వు ఎలా అణగద్రొక్క బడుతున్నావో ఈ (అ)సభ్య సామాజానికి చెప్పి, దాన్ని నిద్ర లేపడమే నా జీవిత లక్ష్యం."

ముసలమ్మకి ఎంత అర్థం అయిందో తెలియలేదు. ఆ 'కవిగారు' మాత్రం తన కవిత్వాన్ని ఒక ఎర్ర కాగితంమీద రాసి, ముసలమ్మ చిప్పలో వేసి ఆవేశంగా వెళ్ళిపోయాడు. ఆనవాయితీగా ముసలమ్మకి పదిపైసలు వేసి ముందుకు సాగాను.

మరికొన్ని రోజులకి ఒక సూటు-బూటు ఆయన ముసలమ్మ జీవితం గురించి కనుక్కొంటున్నాడు. ఆ వివరాలన్నీ పక్కన ఒక 'అసిస్టెంటు' రాసుకుంటున్నాడు. కొంత సేపటికి సూటు బూటు ఆయన హంసలాంటి కారెక్కి వెళ్ళిపోయాడు. నేను మౌనంగా ముసలమ్మకి పదిపైసల బిళ్ళ వేసి కదిలాను.

మరొక రోజు ఒక ఖద్దరు శార్తీ ఆ ముసలమ్మని కారులో తీసుకు వెళ్ళాడు. అప్పుడు జ్ఞాపకం వచ్చింది ఆరోజు పోలింగ్ అని. ఓటు వేసి వచ్చాక ముసలమ్మ యథాప్రకారం తన వృత్తి కొనసాగిస్తోంది.

కొన్ని నెలలకి రవీంద్ర భారతిలో ఒక కవికి, ఒక ప్రముఖ సినీ దర్శకునికి, ఒక మంత్రిగారికి సన్మానం అని నా స్నేహితుడు కాంప్లిమెంటరీ పాస్ మీద నన్ను లాక్కుపోయాడు. వేదిక మీద సన్మానితులని చూశాను. ఎక్కడో చూసినట్టనిపించింది. అవును, వాళ్ళు ముగ్గురూ ముసలమ్మ దగ్గిర కనిపించిన 'కవిగారు', సూటు బూటు ఆయన, ఖద్దరు మనిషి. వాళ్ళ గురించి అందరూ ఘనంగా ఉపన్యసించారు. సన్మానం ముగిసింది.

ముసలమ్మని రోజూ నా పదిపైసలతో మౌనంగా పలకరిస్తూనే ఉన్నాను. ఆమె అక్కడే పడి ఉంటున్నది చేతన రహితమైన ఉలిలా, రాళ్ళలాంటి కొందరి జీవితాలను రమ్య శిల్పాలుగా మారుస్తూ. అటువంటి స్థితిని ఆధారంగా చేసికొని బతుకుతున్న ఎందరో పేరసైటులను చూస్తూ. ●



# ఉక్క :

గాలి స్తంభించిపోయింది. ఒళ్ళు చెమటలు కక్కుతోంది. ఆకులాడ్డం లేదు. గాలి కోసం పెరపెర, తపన, నెత్తురుడికి పోతోంది. పశువులూ, పక్షులూ కూడా విలవిల్లాడుతున్నాయి.

అల్లాంటి సమయాన ఏ కొమ్మ వూగిందో, ఏ రెమ్మ కదిలిందో కూసింత గాలి! అమ్మయ్య! మళ్ళీ వచ్చి పలకరించింది గాలి! హాయ్! అమ్మతల్లిలా వచ్చి ఆప్యాయంగా కౌగలించుకొంది గాలి. ముఖాల్లో చిరు నవ్వులు ప్రాణాలు తేరుకున్నట్టు గుండె తేలికయినట్టు సుఖం.

చిలచిలా గాలి! జలజలా గాలి!

అలలు అలలుగా గాలి!

లోకమంతా మేల్కొన్నట్టు కటిక చీకట్లో గప్పున వెలుగొచ్చినట్టు బయ్ బయ్‌మని గాలి! రయ్ రయ్‌మని గాలి!

ఎన్ని వూసులు మోసుకొచ్చిందో గాలి!

కృష్ణ ఒడ్డున మునుముందు ఒంటినిండా ఏటిగాలి. చెక్కిళ్ళు నిమురుతోంది. ముఖం తడుముతోంది. జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి కుదుపుతోంది. కళ్ళలో కళ్ళుపెట్టి పలకరిస్తోంది. ఒళ్ళంతా నిమిరి కౌగలించుకుంటోంది. అమ్మ తల్లిలా, అక్క చెల్లిలా ఆపాద మస్తకం తాకి ఆలింగనం చేసుకుంటోంది. అణువణువూ తాకి, రక్తమంతా నిండి కొత్త ప్రాణం పోస్తోంది. కృష్ణంతా గాలి.

ఆకాశమంతా గాలి.

అల్ల అమరేశ్వర శిఖరం చుట్టూ గాలి. ధ్వజస్తంభం చుట్టూతా గాలి. గాలి ధ్వజస్తంభం చిరుగంటలు వూపుతోంది. ఆ గంటల మోతకి అనువుగా రెండు రామచిలకలు ముక్కులు పొడుచుకుంటున్నాయి. గాలి గోపురం శిఖరాల గాలి పారాడుతోంది. పక్కనున్న వేపచెట్ల మీద గాలి గంతులేస్తోంది. సగం కట్టి ఆపేసిన రథశాలని దిగాలుగా పలకరిస్తోంది. చిన్న రథం మీద చెక్కిన చిలకల ముక్కులు ఎవరో విరగ్గొడితే వాటిని జాలిగా బుజ్జగిస్తోంది.

అల్లా అంచెలంచెలుగా వచ్చిన కృష్ణగాలిని వూరి గాలి కలుసుకుంది.

ఎల్లమ్మ గుడిసె మీంచి వచ్చిన గాలి. ముసలి వగ్గైన ఎల్లమ్మ వేడి నిట్టూర్పు తనలో నింపుకున్న గాలి. 'కట్టుకున్నవాడు ఎన్నడో వెళ్ళిపోగా కన్నవాళ్ళిద్దరు మహమ్మారికి బలైపోగా, ఎందుకింకా బతికున్నాను తండ్రీ! ఏమి సాధించ నీ ప్రాణ' అని తనలో తను గొణుక్కుంటూ ఆకాశం వంక చూపులు నిలిపి బేలగా చూస్తున్న ఎల్లమ్మని ఓదార్చి వచ్చిందా గాలి.

గుప్పుగుప్పున చుట్ట పొగ వదుల్తూ పిధరుగుమీద కూర్చున్న మోతుబరి సుబ్బయ్య చుట్టూ గుర్రుగా తిరిగింది గాలి. ఐదెకరాల పొలాన్ని యాభై ఎకరాలు చేసి వడ్డీల మీద వడ్డీలు కట్టి పుస్తెలు తాకట్టుపెట్టించి పదిళ్ళలో దీపాలార్పి, పదిమంది పొట్టగొట్టి, తను తినలేక, తిన్నది జీర్ణంకాక ఇంకా నెత్తుర్లు కళ్ళతో, తీరని దాహంతో చూస్తున్న సుబ్బయ్య గీచిన అగ్గిపుల్ల ఆరిపోయే దాకా ఫెడేల్మని వీచి రయ్యిన ముందుకు పోయింది గాలి.

బక్కచిక్కిన ఉప్పర పోలాయి వేడి వేడి గంజి ఆర్చుకు తాగుతుంటే త్వరత్వరగా చల్లార్చింది గాలి. పక్కన గుంటలో పొర్లాడే పందులు 'గూ ... గూ ...' అని కుమ్ముకుంటుంటే మురుగు వాసన ముందుకు తెచ్చింది గాలి.. ఆ మురుగు వాసనతోటే బంతిపూల వాసనొస్తే పక్కకి చూసిన పోలాయికి సుబ్బికళ్ళు చూపింది గాలి. పోలాయి అటూ ఇటూ చూసి సుబ్బి




దగ్గరకెళ్ళి, నల్లటి గుండ్రటి సుబ్బి ముఖాన్ని ఒక చేత్తో ముందుకి లాక్కొని నుదుట నున్న చాదు చుక్క ముద్దెట్టుకుని మిగిలిన ఎంగిలి గంజి నోటి కందివ్వగా, సుబ్బి అమృతంలా తాగి గలగల నవ్వగా ఆ నవ్వులు మోసుకుంటూ ఈల వేసుకుంటూ వెళ్ళిపోయింది గాలి.

దీపాల దిన్నె మీద గాలి బారలు బారలుగా ఈత కొడ్తోంది. బుద్ధ దేవుని పాదారవిందాల్ని మళ్ళీ మళ్ళీ ముట్టుకు పులకిస్తోంది. చరిత్రంతా తిరిగి తిరిగి చెప్పుకుంటూ ఆనందంతో తుళ్ళి తుళ్ళిపడుతోంది. వేల దీపాలు వెలుగుతుంటే జ్యోతులతోపాటు తనూ 'అటూ ఇటూ' పాట పాడుతున్నట్టు వూగింది.

ఇంతలో పైరగాలి పరుగెత్తుకొచ్చింది. పచ్చటి గాలి, కంకుల గాలి, కండెల గాలి, కాయల గాలి, పువ్వుల గాలి, పూతల గాలి నేలవాసన పూసుకుని వూరంతా పరుచుకుంది. ఆకాశమంతా నిండిపోయింది.

ఉన్నట్టుండి గాలి ఆగిపోయింది.

స్తంభన.

ఆకు కదలడం లేదు. రెమ్మ వూగడం లేదు.

ఎల్లమ్మ గాజుకళ్ళు ఆకాశంలోకి చూస్తున్నాయి. సుబ్బయ్య చుట్ట ఆరిపోయింది.

పోలాయి గంజి ముంత ఖాళీ అయింది. సుబ్బి తల్లో బంతిపూలు వాడిపోయాయి. దీపాల దిన్నె మీద దీపాలు లేవు.

ఎన్నడు మళ్ళీ గాలివీచునో! ఎన్నడు ఈ గడ్డ తిరిగి ప్రాణం పోసుకొనునో!

*

శంకర మంచి సత్యం.

## పూల పలుకరింత

అల్లిబిల్లిగ అల్లిన గూడున
మెల్లమెల్లగా ఎదో
పిల్లగాలుల సౌరభ మొచ్చి
పలుకరించెనుగా —
అలల తేలెడి కలువల మీదుగ
అలరే గులాబుల మీదుగ
కలల నేలే కన్నుల మీదుగ
లలితమైన సౌరభమొచ్చి
పలుకరించెనుగా —

పారిజాతపు రేకుల మీదుగ
మంచున తడిసిన మల్లెల మీదుగ
జారిపోయే హృదయము మీదుగ
అరుదుగా నొక సౌరభమొచ్చి
పలుకరించెనుగా —

జాజిపూల జాలరు మీదుగ
రాశి క్రొశిరత్నమ్ముల మీదుగ.
ఆశ నదిరిన అధరము మీదుగ
వాసిగా నొక సౌరభమొచ్చి
పలుకరించెనుగా —

— కె.వరలక్ష్మి

PAUL R. RAJAN

ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

2 LINCOLN HIGHWAY
EDISON, NEW JERSEY 08820
Phone: (201) 321-1991

Member of NJ & NY Bar

FROM P ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS K.V.RAO.

1. Both Paraguay and Uruguay are in South America.
2. Tunisia, although majority of the population are muslims.
3. Peru (capital : Lima, 4 letters) and Paraguay (capital : Asuncion, 8).
4. USA, Britain and Japan.
5. Chile (Capital : Santiago).
6. On July 4th, 1946, USA gave independence to Phillipines, with a 99 yr lease for a huge Naval base near Manila, for themselves.
7. French have French Guyana, other European countries "own" islands.
8. Even now North Korea does not allow handicapped people in the capital.
9. French Indo-China is made up of Vietnam, Cambodia and Loas - all have become communist countries.
10. The top 4 wine manufacturers are : Italy, France, Spain and USSR.
11. Russia, Prussia and Austria invaded Poland simultaneously and within 24 hours, they conquered and partioned the country for themselves !
12. Belize; they have super market for leopards and cheetahs, just as India is now trading well with white tigers.
13. The 7 Middle East countries which are partners in OPEC are Saudi Arabia Yemen, North Yemen, Kuwait, Quatar, Oman, and United Arab Emertius. The other countries in the cocktail are from Africa and S. America.
14. Phillipines have English, Spanish and local Phillipine languages (all three) as official languages. Most other countries have usually 1 or 2 at the most languages as official languages.
15. Not Germany or USA !. It was Italy which started the aerial warfare and pretty soon, Germany caught up with it and then rest followed.
16. Bahamas !
17. More than 15,000 ft !
18. In the world, 36 countries do not have coast line. Amongst those that have it, Moracco has the shortest coastline - 3½ miles long !
19. Not India; the major power is China. China still believes in mass tran portation and cycles as the major method of transportation. May be in future the trend may change, as the new government in Beijing is now making radical changes in their living methods and ideologies.
20. New Zealand !


BANK OF BARODA

**We bring you 78 years of service. Dedication and Experience... ...We bring you our image —**

We bring you the experience and growth of 78 years of Banking Services.

The image that is solid, sincere and diversified with worldwide network of 60 Overseas branches/offices located over 14 countires spread out all over the continents. We have a wide network of about 1900 branches all over India.

The bank has thus over the years acquired an excellent national standing and an International status. We believe our success and image speaks for itself.

Services:
1. Deposits at Competitive Rates
2. Financing of International Trade
3. Foreign Exchange
4. Remittances to India and Other Countries.

Please call for further information:

**Bank of Baroda**
(A Govt. of India Undertaking)

One Park Ave., New York, New York 10016
Phone: (212)578-4550

Member FDIC

Live the good life.
THE EQUITABLE
Financial Services
The Equitable Life Assurance Society of the United States, N.Y., N.Y.

THOGA VISWAM

(201) 499-9825

Low cost TERM-LIFE insurance designed to fit for the needs of your family.

PREFERRED ANNUAL PREMIUM FOR $200,000

| | Age30 | Age40 | Age50 | Age60 |
|---|---|---|---|---|
| MALE | $242 | $286 | $653 | $1470 |
| FEMALE | $221 | $259 | $604 | $1227 |

Discount at $500,000 and $1,000,000

Please contact me also regarding:-

Universal life, Whole life and Single premium policies. IRA, KEOGH, SUPER IR New DISABILITY INCOME and HEALTH Insurance.

MY INTEREST IS IN YOU AND YOUR WELFARE

FOR SPECIALIZED & PERSONAL CARE

FROM NEWBORNS TO TEENS

VIJAYA RADHAKRISHNA, M.D.,F.A.A.P.

(Over 15 Years of Experience)

OFFICE HOURS BY APPOINTMENT

OPEN MONDAY - SATURDAY

57 Brunswick Woods Dr.
East Brunswick
NJ 08816
(201) 390-7552

1034 Stelton Road
Piscataway
NJ 08854
(201) 981-1399

**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
77 Hillcrest Avenue, Morristown, NJ 07960
తెలుగు కళాసమితి

TELUGU FINE ARTS SOCIETY

MEMBERSHIP APPLICATION FORM
19___( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ______________________
LAST FIRST

SPOUSE: MR/MRS DR/MS ______________________
LAST FIRST

CHILDREN/ DATE OF BIRTH ______________ ______________

ADDRESS: ______________________
NO./STREET/APT.NO.
______________________
CITY/STATE/ZIP CODE

PHONE: ______________________

OCCUPATION: ______________ ______________
MEMBER'S SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE_____________ SIGNATURE______________

MEMBERSHIP: ( ) LIFE $100 ( ) FAMILY $18/YR.
( ) SINGLE $12/YR. ( ) STUDENT $6/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS
C/O RAMAKRISHNA CHALIKONDA, 1650 OHIO AVE
NORTH BRUNSWICK, NJ 08902. (201) 937-6991

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society. The Mailing is done through THIRD CLASS MAIL and it normally takes between one and three weeks to reach the members. First Class Mail is expensive costing about $0.85 per issue. The Post Office will not redirect the third class mail unless specific instructions are given to the mail-person. When the issue is returned to us, TFAS will be charged about $0.60 for every such returned issue. **Therefore it imperative on the partof the members to send in their CHANGES IN THE ADDRESS AS SOON AS IT IS AVAILABLE. The printing and publication of the magazine has also become expensive and as such we request you to send in the membership fees right away. TELUGU JYOTHI IS THE ONLY TELUGU MAGAZINE PUBLISHED IN THE UNITED STATES AND DISTRIBUTED NATIONALLY TO ALL MEMBERS.**

Change in Address:
Name:______________________
Address:______________________
City, State, Zip:______________________

Dr. Venkat Kanumalla
Pomona, NY

## Lord Venkateswara

Q.1. Why is Lord Venkateswara having a white spot (painted white) on His chin?

A.1. This incident happened about 950 years back. There was a great devotee of Lord Venkateswara, called Andhra Poorna, serving the Lord in the Tirumal Temple as a priest. During those days, there was no pushkarini (water pond) next to the temple and the water for bathing the Lord was to be fetched from Akasa Ganga or Papavinasanam falls. So this priest started to dig the place for the pushkarini, next to the temple. He was the only one to dig with a crowbar and his wife was the only one to remove the dug earth to clear the place. As she was pregnant at that time, she was taking too long to take the basket full of dug soil to dump it away and come back for the second basket.

But, one day, she was coming back very quickly after dumping the soil and her husband asked her how she could do the job that soon on that day. She said that a young boy of twelve years was helping her in carrying the basket. Andhra Poorna went and saw that boy, who was looking so tender and handsome and asked him to go away (as the boy's hands were full of blisters and the boy was also tired.). But the boy insisted to work and help her. At this time, Andhra Poorna tried to threaten the boy to go away by pretending to throw the crowbar at the boy. But, unfortunately, the crowbar slipped from his hands and scratched the boy's chin and the boy ran away. That evening, when Andhra Poorna went to the temple for his evening prayers, he was astonished to see the Lord's chin bleeding. Having realized that the young boy whom herhurt that morning was none other than the Lord, Andhra Poorna cursed himself and applied pure camphor powder (          ) to the chin of the Lord to stop the bleeding. From then on, the white spot on the chin of the Lord is the camphor applied everyday, till today, to inspire His devotees to realize that He helps, always, His devotees even by doing manual labor. And so it is.

Q.2. Lord Venkateswara is having Nagabharanas (Snake Ornaments) on His hands. May be He is Lord Shiva???

A.2. About a thousand years ago, there was a controversy over whether Lord Venkateswara is a manifestation of Lord Vishnu or Lord Shiva. Surprisingly, at that time Lord Venkateswara's form was having only two hands (with one hand at the knee level and the other hand pointing to His feet. Also at that time there were no Sanka (conch shell) or Chakra (discus). During that time, Sri Ramanuja Acharya was visiting Tirumala and people requested him to decide about the true form of Lord Venkateswara.

Sri Ramanuja Acharya said, "Who are we to decide the form of the Lord? Let us leave tonight in the temple both Shiva and Vishnu symbols like Trishula (Trident), Vibhuti (sacred ash) and Sanka and Chakra. Let the Lord take whatever symbols that are appropriate for His form of Venkateswara." So, it was done accordingly and all the people were praying through out that night, outside the temple, after properly securing the temple. The next day morning, when the temple doors were opened, the Lord appeared to all the people, in His Four-Handed form, wearing Sanka and Chakra and Sri Ramanuja Acharya, with his divine inspiration told the public that the Nagabharanas were presented to the Lord by Sri Akasa Raja at the time of marriage of his daughter Sri Padmavathi with Lord Venkateswara.

### నీతి శాస్త్రము

శ్లో॥ అర్థానామార్థనేదుఃఖం అర్జితానాంచ రక్షణే।
ఆర్జేదుఃఖం వ్యయేదుఃఖం కిమర్థం దుఃఖభాజనమ్ ॥

తా. ద్రవ్యము సంపాదించుటయందు దుఃఖము దానిని కాపాడుటయందు దుఃఖము, దాని ఆదాయమందును వ్యయమందును దుఃఖము కాబట్టి దుఃఖమునకు మూలమైన ధనమెందుకనుట.

Sari Emporium

A UNIQUE SARI AND FABRIC STORE

Serving Central New Jersey

WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.

– REGRET THE ERRORS – ED)

# వృత్తం

— డి. సుజాతాదేవి
విజయవాడ

**అంత పొద్దున్నే వరలక్ష్మిని చూసిన ప్రభావతి ముఖం ఒక్క క్షణం నల్లబడింది. అంతలోనే తేరుకుని "ఏంటీ పొద్దున్నే ఇక్కడికే వచ్చావా?" అంది.**

అనాసక్తంగా "ఆ ... అన్నయ్యగారితో ఓ మాట చెప్పాలని. మళ్ళీ ఆలస్యం అయితే ఆయన ఆఫీస్‌కి వెళ్ళిపోతారు. అందుకని" తను పొద్దున్నే వచ్చినందుకు సంజాయిషీ ఇస్తున్నట్లుగా అంది వరలక్ష్మి.

"నిన్న మాణిక్యాంబకి మార్కెట్‌లో కనిపించావట కదా! చెప్పింది ఇవాళో, రేపో వస్తావని".

వరలక్ష్మి ఏమీ మాట్లాడలేదు. పిల్లలు స్కూలుకెళ్ళే హడావిడిలో అవీ ఇవీ సర్దుకొంటున్నారు. తనను చూడంగానే ఆప్యాయంగా చుట్టుకొంటారనుకొన్న పిల్లలు అలా కొత్తవాళ్ళలా పట్టీపట్టు ఊరుకోవడం వరలక్ష్మికి చిన్నతనంగా అనిపించింది. చొరవగా పీట వాల్చుకొని కూర్చుంది.

"అన్నయ్యగారింకా లేచినట్లు లేదు. ఇదేమిటీ, మినప్పప్పు నానబోసి అలాగే ఉంచేశావు. నేను రుబ్బనా?" అంది వరలక్ష్మి.

"ఎందుకులే కడిగిపెట్టు. మిక్సీలో వేస్తాను." ముభావంగానే అంది ప్రభావతి.

"కాసిని బియ్యం కూడ నానబొయ్యలేకపోయావా? అన్నయ్యగారికి మినపరొట్టె ఇష్టం కదా! నేను రుబ్బుతాను" అంది వరలక్ష్మి.

"ఆ...అయినా నాకంత ఓపిక వుండదు తల్లీ!" అపుడు వెలిగింది చిన్న నవ్వు ప్రభావతి ముఖంమీద. ఆ మాత్రానికే సంబరపడిపోయింది వరలక్ష్మి. ఆ సంబరంతో పనులన్నీ చేసి పెట్టింది. రెండు మూడు సార్లు సుందర్రావు గదిలోకి తొంగి చూసింది. ఓసారి పేపర్ చదువుకొంటున్నాడు. గుమ్మం దగ్గర నిలబడి పొడిగా దగ్గింది. అతను తలతిప్పి చూడలేదు. వరలక్ష్మి కళ్ళనిండుకూ నీళ్ళొచ్చాయి. తామీ పక్క వాటాలో వుండగా ఎంత ప్రాణంగా వుండేవాళ్ళు! తానే పదార్థం చేసినా మెచ్చుకొంటూ కొసరి, కొసరి తినేవాడు. ఇక పిల్లలకైతే ఈ ఇంటికి, ఆ ఇంటికీ తేడా తెలిసేది కాదు. ఎన్నాళ్ళయిందని, నిండా రెండేళ్ళు. అంతలోనే ఇంత మార్పా? మళ్ళీవెళ్ళి మాట్లాడాలంటే బెరుకనిపించింది. అయినా తప్పదు. ఇంత దూరం వచ్చి మాట్లాడకుండా వెళ్తే ఎట్లా? మళ్ళీ వంట గదిలోకి వచ్చేసింది.

సుందర్రావు ఆఫీసుకి బయల్దేరుతున్నాడు. "వరలక్ష్మి వచ్చింది" అంది ప్రభావతి.

"ఆ...బావున్నారా? పిల్లలు చదువుకొంటున్నారా?" ఎవరితో మాట్లాడుతున్నాడో అర్థం కాకుండా అన్నాడు సుందర్రావు.

"ఆ...అదే బాగు. ఆయనెప్పుడూ మిమ్మల్ని తలుస్తూనే వుంటారు. అసలీవాళ రావాలనుకొన్నారు. నేనే మీరెప్పుడుంటారో కనుక్కొని వెళదామని" అతనేమీ పలక్కపోవడంతో ఆపేసింది వరలక్ష్మి.

"గవర్నమెంటువాళ్ళు కుంటివాళ్ళకి, గుడ్డివాళ్ళకి ఏదో సహాయం చేస్తారట కదా! మీ రా వివరాలేమయినా కనుక్కొని చెపుతారని వచ్చింది" అందించింది ప్రభావతి.

"ఏమో ఆ విషయం నాకెలా తెలుస్తుంది."

"కాస్త ఎక్కడైనా వాకబుచేసి చెప్తారని. మీకన్నా కావలసిన వాళ్ళెవరున్నారు మాకు" ఓ అడుగు ముందుకువేసి అంది వరలక్ష్మి.

"సరే ఎవర్నైనా అడుగుతానులే" అంటూనే వెళ్ళిపోయాడు సుందర్రావు.

'మళ్ళీ నన్ను ఎపుడు రమ్మంటారు' అనే మాట గొంతులోనే ఆగిపోయింది వరలక్ష్మికి ఒక్క క్షణం అక్కడ వుండాలనిపించలేదు. అయినా వుంది. ప్రభావతికి ఆ పని, ఈ పని చేసిపెట్టి ఆవిడ చెప్పింది విని, పెట్టింది తిని ఇంటిదారి పట్టింది. మనుషులమధ్య ప్రేమలకు, అనుబంధాలకు కొత్త అర్థం స్ఫురించింది వరలక్ష్మికి. తనను చూడగానే ఏదైనా సహాయం అడగడానికి వచ్చానని వీళ్ళు భయపడలేదు కదా! అనిపించింది. అవును, తాను వచ్చింది అందుకేగా! నవ్వుకొంది వరలక్ష్మి. బస్‌స్టాపులో కాసేపు నిలబడ్డాక ముప్పావలా బస్సుకి పెట్టడమెందుకు నడిచి వెళ్ళిపోవచ్చును అనిపించింది. అసలు అడిగి వస్తానన్నా చంద్రం వినిపించుకోలేదు. "సువ్వెళ్ళి అడగాలేగాని ఓ పూట సెలవు పెట్టయినా అప్లికేషన్ పూర్తిచేసి మరీ ఇస్తాడు చూడు సుందర్రావు" అని నమ్మకంగా చెప్పాడు. తన పరిస్థితి తనకే ఆశ్చర్యంగా వుంది నిన్నటిదాక వాళ్ళతోటి మనిషినే. 'వరాలు, వరాలు' అని చుట్టు చుట్టూ తిరిగే ప్రభావతి ఎంత మారిపోయింది. రోడ్డువారగా తలొంచుకొని వెళ్తున్న వరలక్ష్మిని పాత రోజులు పలకరించాయి.

ఓ మధ్య తరగతి ఇంట్లో చివరి ఆడపిల్లగా పుట్టిన వరలక్ష్మికి జీవితాన్ని గురించిన రంగుల కలలేమీ లేవు. కట్న కానుకలను ఆశించకుండా కలిసి వచ్చిన సంబంధం ఆమె పాలిటికి వరమైంది. ఓ ప్రయివేటు సంస్థలో గుమస్తాగా చేస్తున్న చంద్రం ఆమెకి దేవుడు. పుట్టింటి పెట్టుపోతలకి ఆశించకుండా అత్తగారికి అంతో ఇంతో పంపుతూ, వున్నంతలో ఒద్దిగ్గా సంసారం నడుపుకొంటున్నారు. వాళ్ళిద్దరూ, వాళ్ళకిద్దరూ. అలా ముచ్చటగా సాగుతున్న జీవితాన్ని ముట్టడించాయి కష్టాలు. కల్లా కపటం ఎరుగని చంద్రం సైకిలుని కళ్ళు నెత్తికెక్కిన ఓ లారీ గుద్దేసింది. అలిసిపోయి ఆఫీసునించి వస్తున్న మనిషిని తప్పతాగి రోడ్డు కడ్డం పడ్డాడని తప్పుడు సాక్ష్యం బనాయించి ఆస్పత్రి ఖర్చులన్నా ఇవ్వకుండా తప్పించుకొన్నాడు లారీ ఓనరు. చంద్రం ఓ కాలు పోగొట్టుకొని ఇంటికి వచ్చేసరికి అయిన వాళ్ళ అభిమానం ఖర్చైపోయింది. విలువైన వస్తువులను అమ్ముకు తింటూ కొంతకాలం గడిపారు. చంద్రం ఉద్యోగంకోసం మళ్ళీ చేసిన ప్రయత్నాలు ఫలించనే లేదు. వరలక్ష్మి మాత్రం అతీ కష్టంమీద ఓ స్కూల్లో ఆయా పని సంపాదించగలిగింది. ఆ కొద్దీ రాబడితో అస్తుబిస్తుగ కాపురం నెట్టుకొంటూ కాలంతోపాటు కొట్టుకుపోతున్నారు. ఒక మురికివాడలో ముప్పై రూపాయలకో వసారా చూసుకొని కాపరం మార్చారు. రోజూ అర్ధరాత్రి వరకూ పిండికొట్టి, తెల్లవారుజామునే పునుగులు, చక్రాలు వండి కాసిని చిలగడదుంపలు ఉడకబెట్టి, బయటకొన్న పప్పుండలు, జీళ్ళతో చిన్న దుకాణం. స్కూలుముందే కూర్చోబెడుతుంది చంద్రాన్ని.

అలా కాలప్రవాహంలో ఆటూ పోటూ తట్టుకొంటూ సాగిపోయే సంసారంలో గడ్డిపోచలా ఈ వార్త ఒక ఆశ. ఇది విన్నప్పటినుంచి అదే ఆలోచన వరలక్ష్మికి. ప్రభుత్వంవారు ఉచితంగా అందచేసే సహాయాన్ని తామెందుకు పొందకూడదు అని.

ఉసూరుమంటూ ఇంట్లో అడుగుపెట్టిన వరలక్ష్మిని చూసి విసుక్కొన్నాడు చంద్రం.

"పొద్దున్నే పని మానుకొని అంత దూరం వెళ్ళనదానివి కాస్త గట్టిగా అడగొచ్చు కదా! అతనేమన్నా కొత్తవాడా మనకి? నేనూ వస్తానంటే విన్నావు కాదు."

"మీరా?" అని నవ్వి ఊరుకొంది వరలక్ష్మి.

అతన్ని బస్సు ఎక్కించడం, దింపడం అందరూ విసుక్కోవడం అనుభవాలే వరలక్ష్మికి. భరించడం అంతకన్నా అసాధ్యం.

"ప్రభావతి బావుందా? సుందర్రావు ఏమన్నాడు? నేను రాలేదని బాధపడి వుంటాడు కదూ! వాళ్ళ చంటి బావుందా? రోజూ నిద్రపోయిన పిల్లనేగా మనింట్లోంచి తీసుకెళ్ళే వాళ్ళు"

ఎంతో ఉత్సాహంగా అడుగుతున్నాడు చంద్రం. అతని అమాయకత్వానికి నవ్వాలో, ఏడ్వాలో అర్థంకాలేదు వరలక్ష్మికి. ఆ... ఊ...అని సమాధానాలు చెప్తూ ఇంటి తడికె తాడుతో బిగించి కట్టి, చంద్రాన్ని తీసుకొని స్కూలుకి బయల్దేరింది.

"చూసి చెప్తానన్నాడుగాని, ఇవాళ స్కూలు తుడవడానికి ఎటూ వెళ్ళలేము. పిల్లల అన్నాల టైంకన్నా వెళ్ళాలి పదండి" అంటూ అతని మాటల ధోరణి మార్చింది.

ఒక చంకలో కర్రబెట్టుకొని, రెండో చెయ్యి వరలక్ష్మి భుజంపైవేసి నెమ్మదిగా ఎప్పటెప్పటి విషయాలో చెప్తూ నడక సాగించాడు చంద్రం. స్కూల్లోకెళ్ళీ వెళ్ళగానే ప్రిన్సిపాల్‌గారి దగ్గర్నించి కబురు.

"ఏంటి నువ్వు షికార్లు కొడుతుంటే, నేను పొద్దున్నే వచ్చి క్లాస్ రూములు తుడుచుకోవాలా? ఏదో బతికి చెడ్డదానివని దయతలిస్తే నెత్తికెక్కుతున్నావ్" అంటూ మండిపడింది.

వరలక్ష్మి కన్నీళ్ళతో కాస్త చల్లబడిందావిడ. చివరగా అంది వరలక్ష్మి 'తాను మనిషిని పంపించానని, అది రాలేదని'. మధ్యాన్నం ఎల్. కె. జి. వాళ్ళకి అన్నం పెడుతుంటే భారతీ టీచర్ అడిగింది "ఏవిటి పొద్దున్న రాలేదనా ? మేడం కేకలేస్తున్నారు. అయినా నువ్వు స్కూల్ తుడిచివెళ్ళి పనులు చూసుకోవలసింది " అంది.

"బాగా తెలిసినాయన కదా ! అప్లికేషన్ అదీ తెచ్చిపెడతాడేమో. కాస్త మంచీ చెడూ చెప్పడానికి వీలుంటుందని పొద్దున్నే వెళ్ళాను. ఆయన నోరారా పలకరించనే లేదు."

"మా పనిమనిషి అత్తకు కంటిచూపు పోయిందని అప్లికేషన్ పెట్టుకొంటే రెండువేలిచ్చారని చెప్పింది. వాళ్ళ నడిగితే ఏమయినా తెలుస్తుందేమో చూడు ".

ఆ మాటకు వరలక్ష్మికి ప్రాణం లేచివచ్చింది. "వాళ్ళిల్లు ఎక్కడో చెప్పండమ్మా నే నడుగుతాను " ఆత్రంగా అంది.

"సాయంత్రం మా ఇంటికి పనికొస్తుందిగా" అందావిడ.

ఆ మాటతో ఉత్సాహం తెచ్చుకుంది వరలక్ష్మి.

స్కూలు పిల్లలంతా అన్నాలు తిన్నాక అంతా శుభ్రంచేసి ఇంటికి బయల్దేరింది వరలక్ష్మి. వండినవన్నీ ఇంటికి తీసుకెళ్తే వచ్చే రూపాయి కూడా రాదని చంద్రం నసిగాడు. 'ఇవాళ అన్నం వండలేదు కదా ! నాలుగు అరటిపళ్ళు తెచ్చుకొంటే అవీ ఇవీ తినప్పు పదండి. నేను భారతీ టీచర్ ఇంటికెళ్ళాలి. మళ్ళీ మిమ్మల్ని ఇంటికెవరు తీసుకెళ్తారు.'

"సరే పద నీ పిచ్చి నీ కానందం " అని చంద్రం కూడ బయల్దేరాడు.

ఉదయం మరో పని పెట్టుకోలేదు వరలక్ష్మి. కాసిని నూకలు జావకాసి వుప్పేసి తిప్పి అక్కడ పెట్టి, స్కూలు కెళ్ళింది. తాళాల కోసం ప్రిన్సిపాల్‌గారింటికి వెళ్తే, ఆవిడ పనిమనిషి రాలేదని విసుగ్గా పనిచేసుకొంటోంది. అంట్లు కడిగి, గదులు తుడుస్తూ ఆవిడకి కష్టం సుఖం చెప్పుకొంది. 'సర్లే... ఈ రెండురోజులు టీచర్లు చూసుకొంటార్లే. స్కూలు గదులు తుడిచి వెళ్ళు, నీకు కలిసొస్తుంటే కాదనలేను కదా !' అంది ఆవిడ. ఆ మాటకే దేవతలు దిగివచ్చి వరం ఇచ్చినట్లు మురిసిపోయింది వరలక్ష్మి.

వారం రోజులు గడిచాయి.

వరలక్ష్మి దినచర్య మారిపోయింది. ఇంట్లో ఇన్నాళ్ళూ అమ్మకుండా మిగిలిన చిన్నా చితక సామాను మాయమయ్యింది. పిల్లలు వడ తగిలి లేత మొక్కల్లా వాడిపోయారు. ఎవరి దగ్గరికి సంతకంకోసం వెళ్ళినా చంద్రాన్ని తీసుకెళ్ళి చూపించాలి. ఒక్క కాగితంముక్క సంపాదించడానికి ఇన్ని కష్టాలు, ఇన్ని లంచాలు. ఓ పక్క అంతో, ఇంతో తీసుకొంటూనే విదిలించుకోడాలు. ఇవన్నీ వరలక్ష్మికి కొత్తగా వున్నాయి. ఆశ్చర్యంగానూ వున్నాయి ఎట్లా అయితేనేం తిరిగి తిరిగి వరలక్ష్మి సాధించింది. అప్లికేషన్ సిద్ధమయింది. చంద్రాన్ని వెంటబెట్టుకొని మూడు రోజులు తిరిగి, ముప్పై రూపాయలు ముడుపు చెల్లించాక డాక్టర్ సర్టిఫికెట్ వచ్చింది.

ప్రాణావశిష్టంగా మిగిలిన వరలక్ష్మిని చూస్తుంటే కళ్ళ నీళ్ళు తిరిగాయి చంద్రానికి. "ఎంత హైరానా పడుతున్నావు వరాలు, నేను అసమర్థుడ్ని కాబట్టి." బరువుగా వణుకుతున్న ఆ కంఠధ్వనికి చలించింది వరలక్ష్మి.

"మీరు మరీ ఇదవ్వకండి. మీరు కావాలని కూర్చున్నారా? ఇచ్చేదాతలున్నపుడు ఈ మాత్రం కష్టపడితే ఏం ఫరవాలేదు. మన చేతిలో లేనివి ఎటూ లేవు. ఏమో ఈ ప్రయత్నం ఫలించి..." మాట పూర్తిచెయ్యలేకపోయింది వరలక్ష్మి. ఇన్నాళ్ళూ గుర్తు రానివి ఏవేవో ఇపుడు గుర్తొస్తున్నాయి. తను పచ్చగా పదిమందితో పాటు బతికిన రోజులు మళ్ళీ వస్తాయనిపిస్తోంది.

"ఏమో పిల్లలు అదృష్టవంతులై వాళ్ళంతో కొంత ఇస్తే మీరు కూర్చుని చేసే వ్యాపారం ఏదైనా చేసుకోవచ్చు." నెమ్మదిగా అంది వరలక్ష్మి.

"ఆ డాక్టరు చూడండి రేపిస్తా, రేపిస్తా అని మూడు రోజులు తిప్పించాడు" నిష్ఠూరంగా అంది వరలక్ష్మి. "ఇందేళ్ళుగా ఇన్ని దక్కా ముక్కీలు తింటున్నాము. ప్రపంచంలో ఏ పనైనా డబ్బుతోనే ముడిపడి వుందన్న చిన్న విషయం అర్థంకాలేదా నీకు " అన్నాడు చంద్రం అనునయిస్తున్నట్లుగ.

"సర్లెండి ఏదో అయిందిగా, రేపు తాశిల్దారుతో కూడ సంతకం పెట్టించుకొంటే పనయిపోయినట్లే " అంది వరలక్ష్మి.

"అపుసు ఇంక డబ్బు ఎపుడొస్తుందా అని ఎదురుచూట్టం, వచ్చే డబ్బుని ఏం చెయ్యాలా అని ఆలోచించడం" అని నవ్వాడు చంద్రం. తనూ బరువు దిగినట్లు తేలిగ్గా నవ్వేసింది వరలక్ష్మి.

మర్నాడు మరింత ముందు లేచి పన్లు చేసుకొంది. పిల్లల్ని పదే పదే ముద్దాడి, బడికి పంపింది. చంద్రాన్ని స్కూలు వద్ద వదలి అక్కడ పని పూర్తిచేసుకొని తాలూకాఫీస్‌కి వెళ్ళింది. అయ్యగారు వచ్చేంతవరకు పడిగాపులు పడిపడి చివరకు పిలుపు వచ్చాక, అప్లికేషన్ లోపలికి పంపి, ఒదిగి ఒదిగి తలుపు దగ్గర నిలబడింది. కాసేపటికే తిరిగొచ్చిన బంట్రోతు, "ఇది చెల్లదమ్మా " ఇంకోటి పట్రా, అని ఓ మూల పర్రున చించి చేతిలో పెట్టాడు.

'చెల్లదా ? అదేమిటీ అంతా మీరు చెప్పినట్లే..." గొంతు పెగుల్చుకుని ఆ మాత్రం అంది వరలక్ష్మి.

"ఆ డాక్టరు ఇచ్చే సర్టిఫికెట్ చెల్లదమ్మా ! గవర్నమెంటు హాస్పటల్‌లో వున్న పెద్ద డాక్టరు ఇవ్వాలి. ఎల్లుండిలోగా ఇంకోటి పట్టుకురా. ఆలస్యం చేస్తే ఈ తపా వెళ్ళవు " అని ఇక పద అన్నట్లు చూస్తూ నిలబడ్డాడు బంట్రోతు.

చుట్టూవున్న ప్రపంచం గిర్రున తిరుగుతున్నట్లుంది. ముందున్న జీవితం భయంకరంగా, ప్రపంచమే ఒక ప్రమాద కరమైన జంతువులా కన్పిస్తోంది.

ఈ అప్లికేషను లేవడానికి ఎంత శ్రమ? ఎన్ని లంచాలు ? మళ్ళీ ఇంకోటా ? అదీ 'ఎల్లుండి లోగానా ?' టైం ఏదీ ? అసలు డబ్బేది ? అప్పిచ్చేవాళ్ళు లేరు. అమ్ముకునేందుకు ఏవీ లేవు. జీతంలో అడ్వాన్స్ అయిపోయింది. కాని ఆ డబ్బొస్తే......వస్తే......ఎల్లుండి... ఎల్లుండి...అని గొణుక్కుంటూ వెర్రిదాన్లా ఇంటిదారి పట్టింది వరలక్ష్మి. *

.... డి. సుజాత

## మృత్యువు

శూన్యం ఏంచి ఏదో ఉద్భవిస్తుందనుకుంటే
అది పట్టి భ్రమ
చీకటి పెంజీకటి అవుతుంది
విరు వెలుగు రేఖ వెల్లువై
వెలుగులు విరజిమ్మదు
కాలానికి కాళ్ళు విరక్కొట్టి
ఆలింగనం చేసుకుంటున్న మృత్యువును
ఎదురుగా వెనక్కు తోసేద్దామనుకోవడం
అనాదిగా మనిషికి వున్నరెలో తొలుస్తున్న కోరిక
ఆవహించిన శూన్యం అనంతం
కాలం ఒక అక్టోపస్
మృత్యువు అనివార్యం
విరశాంతి నిలయం
తుది విశ్రాంతి పీఠం —వాణీరంగారావు

గళ్ళనుడికట్టు – జవాబులు

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 కా | 2 రి | 3 బం | 4 గా | 5 ర | 6 ము | ■ | 7 బౌ | ద్ధ | భి | 8 క్షు |
| ళో | తా | త | యు | ము | కా | ■ | మ | ■ | ■ | ము |
| య | ■ | 10 మే | ని | ■ | 11 య | 12 మ | ని | య | 13 మ | ము |
| ము | ■ | న్మ | ■ | 14 బా | ■ | 15 తి | రా | ■ | ర | ■ |
| 16 క్షే | 17 త్ర | ■ | 18 నా | టి | 19 కే | ■ | 20 జు | న్ను | గ | 21 ఢి |
| 22 నే | దు | 23 రం | ■ | 24 లో | ల | కు | లు | ■ | ■ | బు |
| 25 డు | రం | గ | ■ | 26 పో | త | ■ | ■ | 27 వే | 28 నం | ■ |
| ■ | 29 పాం | వృ | సె | రు | ■ | 30 కో | ట | ల | ది | 31 న్న |
| 32 నే | టు | మూ | ■ | 33 బం | టి | వా | సం | లు | తి | న్న |
| లు | ■ | టు | ■ | తిం | ■ | లు | ■ | ■ | మ్మ | ■ |
| 34 వ | రి | ■ | 35 ప్రో | త | న | ■ | 36 వం | ద | న | ము |

పండుగకు అత్తారింటి కొచ్చిన అల్లుడు తన బుల్లి మరదలుతో యిలా అన్నాడు: "పాపా ! నాకో ముద్దియ్యవూ ?"
పాప : ఇప్పుడే అక్కయ్యకు రెండిచ్చాను ! అందులో ఒకటి తీసుకో !


**DOMESTIC HELP NEEDED**

WANTED A LIVE-IN LADY, PREFERABLY OF INDIAN ORIGIN, 40-55 YRS, FOR CHILD CARE AND LIGHT HOUSEKEEPING DUTIES FOR PROFESSIONAL COUPLE IN LAS VEGAS, NEVADA. THREE CHILDREN IN SCHOOL. GOOD SALARY AND BENEFITS. WILL SPONSOR. PLEASE WRITE TO: P.O. BOX 27855 LAS VEGAS, NEVADA 89126

# LIFE INSURANCE -- I.R.A. ALTERNATIVE

DAMA VENKAIAH**

The Tax Reform Act eliminated the IRA deduction for tax payers (1) with adjusted gross incomes in excess of $50,000 ($35,000 if single) and (2) who are active participants in employer sponsored retirement plans (including Keoughs).

NONDEDUCTIBLE CONTRIBUTIONS- Of course, the tax payers can continue to add to their IRAs with after-tax dollars. While the contribution itself isn't tax-deductible, the earnings still grow and compound tax-free until they are withdrawn. Since they can no longer deduct their IRA contributions, many high-income tax-payers are seeking alternatives.

TOP IRA ALTERNATIVE: An investment in life insurance may be the perfect solution. Just like an IRA, investment earnings in a policy build up tax-free. But cash value life insurance has a number of built-in advantages that match or even top those offered by an IRA.

1. Access to cash: A life insurance policy's cash value is a ready source of tax-free funds that can be tapped at any time, for any reason. On the other hand, withdrawals from an IRA before the taxpayer reaches age 59½ are generally subject to 10% penalty plus regular income tax.

2. No required withdrawals: Not everyone wants or needs to retire by age 70½. But an IRA requires the taxpayer to start taking annual withdrawals at that age, whether or not he needs them. An insurance policy's cash value can continue to accumulate as long as the policyholder wishes.

3. Retirement income: As with an IRA, life insurance provides a number of options for retirement payouts, depending on the retiree's income needs. With a dividend-paying policy, the retiree can simply withdraw the dividends, leaving the cash value intact. Other retirees may want to systematically borrow against the cash value. Or the cash value can be paid out as a life annuity.

BIG INSURANCE ADVANTAGE- Life insurance provides a major source of family security that an IRA can't offer, a tax-free death benefit. Tax payer invests $2,000 that would have gone into IRA to pay premiums on a dividend-paying whole life policy. One immediate advantage: He acquires an initial death benefit of $127,000. After 25 years, the policy's cash value is $145,863 and death benefit is $271,000.

Comparison of IRA and Insurance Alternative

| YEARS (1) | PAYMENT (2) | I.R.A. (3) | INSURANCE ALTERNATIVE CASH VALUE (4) | INSURANCE ALTERNATIVE INSURANCE (5) |
|---|---|---|---|---|
| 5 | 10,000 | 12,672 | 6,870 | 127,000 |
| 10 | 20,000 | 31,291 | 23,174 | 140,000 |
| 15 | 30,000 | 58,649 | 48,586 | 166,000 |
| 20 | 40,000 | 98,846 | 87,476 | 203,000 |
| 25 | 50,000 | 157,909 | 145,863 | 271,000 |
| TAXES ON WITHDRAWAL | | 47,373 | 28,759 | 0* |
| NET | | 110,536 | 117,104 | 271,000 |

*Insurance Death proceeds are Income Tax Free.

Study columns 3 & 4. Cash value of insurance is always somewhat less till withdrawn but on withdrawal after taxes, insurance cash value is more than IRA net. Insurance in the amounts of $127,000 to $271,000 is a BONUS.

...ondence invited :

1. ...a highly qualified brahmin gentleman, ...5'6" tall, working in the US; From well educated brahmin girls. Wrt to ad.blw.,Code MPKMS.

2. For a well quailified brahmin gentleman, 27 yrs, 5'8" tall, working in vizag, India; From well educated US immigrant/citizen brahmin girls. Call Dr. Swarna at (714)625-5810.

3. For a well educated brahmin gentleman,28 yrs, 5'10"tall, Employed; from educated US Immgr/citizen brahmin girls. Write to address below. Code MMANY.

4. For a highly qualified brahmin gentleman, 26 yrs, 5'6" tall,US resident; From well educated brahmin girls(US/Canada/India).Wrt.Adr.Blw.(MMKNC)

5. For a brahmin gentleman, 25 yrs, 5'9" tall, MD(US) doing residency,US citizen; from educated brahmin girls. Write to address below. Code MSGTN.

6. For a highly qualified(PhD) brahmin gentleman, 30 yrs, 6'tall, Working in US; From US res/citizen well educated brahmin girls. Wrt.Adr.Blw. MSKXX.

7. For a highly qualified(PhD) brahmin gentleman, 30 yrs, 6'tall, Working in US; From US res/citizen well educated brahmin girls. Wrt.Adr.Blw. MSBXX.

8. For a well educated brahmin gentleman,24 yrs 5'9"tall, Working in US; From US resident/citizen brahmin girls. Write to address below. Code MRMNY

9. For a Andhra Vysya gentleman, 26 yrs, 5'11" tall, working in India; From attractive US im/ctzn girls. Please call Mr. Chetty at (301)667-1316.

10. For a well educated viswa brahmin gentleman, 26 yrs, 5'9" tall, US citizen,well employed in US; From well educated girls (US/India). MVGNJ.

11. For a brahmin girl, 26 years,5'1" tall;BS(EE) Employed,US citizen; From well qualified brahmin gentlemen in US.Write to the address below.(FKAIL)

12. For a brahmin girl, 21 yrs, 5'1" tall;medical student, US citizen; From well qualified brahmin gentlemen in US.Write to the address below.(FSGTN)

13. For a well educated brahmin girl, 21 years, 5'4" tall; US citizen; From well qualified brahmin gentlemen in US.Write to the address below.(.'RVNC)

14. For a telugu vydeeki brahmin girl, Double MA in Journalism & Linguistics. Fair & good looking, 30 years,5'3" tall, only child. From telugu brahmin professional men under 35 years old. Contact the girl's uncle at (201)767-6225.

15. For a well educated beautiful brahmin girl, 28 years,5'1"tall;Graduate Student;From well qualified professional brahmin gentlemen(US immgrnt/Citizen) Write to the address below. (FXPNJ).

16. For a highly educated brahmin girl, 30 years, 5'1" tall; US immgrnt; From well qualified brahmin gentlemen in US.Write to the address below.(FLBNY)

17. For a well educated brahmin girl, 34 years, 5'2" tall; US immgrnt; From well qualified brahmin gentlemen in US.Write to the address below.(FUXNJ)

18. For a highly educated brahmin girl, 23 years, 5'8" tall; UK residnt; From well qualified brahmin gentlemen in US.Write to the address below.(FSKsk)

19. For a educated brahmin girl,24 years,5'5"tall Graduate Student in India. From US immigrnt/citizen brahmin gentlemen. Pl Call Mr.Kasturi (516)935-0227

20. Brother looking for professional, handsome boys for good looking well educated 24 and 21 year immigrant Reddy girls, good complexion, computer analyst jobs. Contact (203)658-2373.

21. For a telugu vydeeki brahmin girl, harithasa gotram, 23 years old, finishing MBBS in July'88, with traditional values, very fair and attractive. From telugu brahmin professional men under 30 years old. Contact the girl's uncle at (201)767-6225.

22. For a Telugu Niyogi girl of 25 yrs, 5'6", finished MBBS in 1986 and presently working in Hyderabad from brahmin professionals.

23. For a cute 25 year old Madhwa Brahmin boy from a very respectably family, Bharadwaja Gothram, 5'4", B.S.(EE), MBA, very well employed, US Citizen, from well qualified professional brahmin girls in US. IIDI, P.O. Box 598, Bardonia, NY 10954

24. For a MBBS brahmin girl, 24 yrs, 5'1", doing residency in New Delhi from a respectable family, from a medico brahmin boys. Phone: (313) 981-0107

ADDRESS FOR CORRESPONDENCE: TFAS-MS, 1 Woodlake Drive, Piscataway, NJ 08854.
Responses should include the code no. telephone and complete address. Photo is optional


(201) 937-4777

KASTHURI POTHIRAJ, M.D.

OBSTETRICS AND GYNECOLOGY

BY APPOINTMENT

330 Livingston Avenue
(Professional Building)
New Brunswick, NJ 0890[illegible]

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN WATCHES - UP TO 50% OFF

•

LARGE SELECTION OF COLOR TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'S & CAM CORDERS

•

CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**

37-08 74th Street, Jackson Heights, N.Y. 11372

(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week ★ 14 Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**